7న బంద్‌ను జయప్రదం చేయండి: సీఐటీయూ

నవతెలంగాణ- జడ్చర్ల



మహాలక్ష్మి ఫ్రీ బస్సు పథకం వలన నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న చేపట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ ను జయ ప్రదం చేయాలని సీఐ టీయూ జిల్లా సహాయ కార్య దర్శి తెలుగు సత్తయ్య అన్నారు.తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత బస్సు పథకం ద్వారా కొన్ని వేల మంది ఆటో,క్యాబ్ డ్రైవర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ఆటో,క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ. 15వేలు ఇవ్వాలన్నారు.ఆటో,రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.ఆటో,క్యాబ్ డ్రైవర్లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కష్టపడి చదివితేనే భవిష్యత్తుకు బాటలు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ -మహబూబ్‌నగర్

పిల్లల కష్టపడి చదివితే విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల బాటలు వేయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన పిల్లలు బాగా కష్టపడి చదువుకుంటే వారి భవిష్యత్తుకు బాటలు వేసిన వాళ్ళమౌతామన్నారు. ప్రతిరోజు పిల్లలు కాలేజీకు వచ్చి చదువుకునే విధంగా తల్లితండ్రులు బాధ్యత తీసుకోవాలన్నారు.మనపిల్లలు ఉన్నతచదువులు చదువుకోవడానికి ఇక దూరప్రాంతాలకు పోకుండా మన పాలమూరు యూనివర్సిటీలోనే ఇంజనీరింగ్, లా వంటి నూతన కోర్సులు కూడా వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్నాయని ఆయన చెప్పారు.మెడికల్ ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ కోసం శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి,బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, లెక్చరర్స్,విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలలో బీఆరెస్వీ నాయకుల సందర్శన



నవతెలంగాణ- నవాబ్‌పేట

కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలపై నిర్లక్ష్యం చేసిందని బీఆరెస్వీ జిల్లా అధ్యక్షులు నవీన్ చంద్ర రెడ్డి అన్నారు. బీఆరెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు బీఆరెస్వీ గురుకులాల బాట కార్యక్రమంలో భాగంగా నవాబుపేట్ కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని బీఆరెస్వీ జిల్లా అధ్యక్షులు నవీన్ చంద్ర రెడ్డి, మండల బీఆర్ఎస్ యువత, విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలపై నిర్లక్ష్యం చేసిందని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్నా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం విడ్డురమన్నారు. తమకు రావాల్సిన హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర మేల్కొని వెంటనే విద్యా శాఖకు మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఏమైనా సమస్యలుంటే హెల్ప్ లైన్ నెంబర్.8522044336కు సంప్రదించాలని సూచించారు.కార్యక్రమంలో బీఆరెస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బాలు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఫైజ్, మండల బీఆరెస్వీ అధ్యక్షులు. మహేష్,ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్, బీఆరెస్ యువత అధ్యక్షులు మెండే శ్రీను,ఉపాధ్యక్షులు ప్రకాష్, ఇమ్రాన్,రాషెద్,వినయ్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్లు 20 శాతానికి పెంచాలి

- డాక్టర్ పిడమర్తి రవి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లు 20 శాతానికి పెంచాలని, వాటిని ఏబీసీడీలు పంచాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. గురువారం మాదిగల అసెంబ్లీ నియోజకవర్గాల సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రానికి వచ్చిన పిడమర్తి రవి మాట్లాడుతూ "పంజాబ్ రాష్ట్రంలో ఆ ప్రభుత్వం 20 శాతానికి ఎస్సీ రిజర్వేషన్లు పెంచిందని, కర్ణాటక ప్రభుత్వం 17శాతం రిజర్వేషన్ పెంచాలని రిజర్వేషన్ పెంచితే చలానా రాష్ట్రంలో ఉన్న మాల మాదిగల మధ్య విభేదాలు తగ్గుతాయని తద్వారా మాదిగల మాల దామాషా ప్రకారం రిజర్వేషన్లు వస్తాయన్నారు.భారతదేశంలోని వ్యతిరేకమైన బీజేపీ మనువాద ప్రభుత్వం ఈవీడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో రెండు శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు 10శాతం రిజర్వేషన్ కల్పించడం సాధ్యమైనప్పుడు జనాభాలో అత్యధికంగా ఉన్న దళితుల జనాభా దామాషాకు అనుగుణంగా భారతదేశ వ్యాప్తంగా 20 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షులు బుర్ర సురేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాయకండి రాందాస్ సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ,సాయిబాబా,గడ్డమీది గోపాలకృష్ణ, టీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్,మెట్టే యాదన్న, కొత్తపల్లి కృష్ణ, పాతూరి రమేష్, గురిట దినేష్, రామలింగం, కాలే నరేందర్, శాంతయ్య రమేష్, అరుణ్,వెంకటరాములు,మాదిగ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు సేవలు చేయడంలోనే సంతృప్తి

- అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జహంగీర్ బాబా

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



నిరుపేదలకు సేవలు చేయడంలోనే తనకు ఎంతో సంతృప్తి లభిస్తుందని అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా అన్నారు. (ఇంటర్నేషనల్) అంతర్జాతీయ వాలంటీర్ డే సందర్భంగా గురు వారం పట్టణంలో రోడ్లపై జీవితం గడు పుతున్న నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు, బ్రెడ్లు, అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాటాడుతూ పేదరికంతో జీవిస్తున్న వారిని ఆదుకో వాలనే లక్ష్యంతో గత 28 సంవత్సరాల నుంచి వివిధ ప్రజా సేవలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చిత్రలేఖన, క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించడం, ప్రభుత్వ పథకాలను క్యాలెండర్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మహమ్మద్ యాకూబ్,మహబూబ్అలీ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మృతిక దినోత్సవం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ కళాశాలలో గురువారం వృక్ష శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో ప్రపంచ మృతిక దినోత్సవాన్ని నిర్వహించారు.ముందుగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్ ప్రసంగిస్తూ మృతిక ప్రాధాన్యతను మృతికలోని వివిధ రకాలు మృతిక సార వంతత్వం,వివిధ రకాల పంటలను పండించడంలో పంట దిగుబడిలో మృతిక పాత్ర కీలకమైందన్నారు, మృత్తిక సం రక్షణ మొదలైన అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ జహాన్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మ అనురాధ మేడం మైక్రో బయాలజీ విభాగ అధిపతి డాక్టర్ శ్రీదేవి ,వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ .కే .సుధీర్ ,డాక్టర్. ఐ. శ్రీవాణి ,శ్వేతా రాణి, డాక్టర్. ఎస్. త్రివేణి, సుకీర్తి మేడం లు లైఫ్ సైన్స్ విభాగ విద్యార్థినిలు పాల్గొన్నారు.

నిరుపయోగంగా

రైతు వేదిక భవనాలు

- అడవిలో కట్టిన రైతు వేదికలకు భద్రత ఎక్కడ.
- మందుబాబులకు అడ్డగా మారిన రైతు వేదికలు.
- నిర్మించిన రైతు వేదికలకు బిల్లులు రాక మాజీ సర్పంచుల ఆందోళన

గత ప్రభుత్వం రైతుల కోసం నిర్మించిన ప్రతివేదిక భవనాలు రైతులకు అందుబాటులో లేక మందుబాబులకు అడ్డగా మారుతున్నాయి. కేతిరెడ్డిపల్లి గ్రామంలో రైతు వేదిక భవనంలో రెండుసార్లు దొంగలు పడి ఫర్నిచర్ ను దోచుకు వెళ్లిన సంగతి విధితమే.

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలకు కేవలం ఐదు రైతు వేదిక భవనాలు మంజూరయ్యాయి. అప్పటి మాజీ సర్పంచులు అప్పులు చేసి భవనాలు నిర్మించారు. కానీ ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో మాజీ సర్పంచులుఆందోళన చెందుతున్నారని మహబూబ్నగర్ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం కి వచ్చిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి దృష్టికి తెచ్చారు.



మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక భవనాన్ని అమ్మపల్లి దగ్గర నిర్మించే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.మండల పరిధిలోని చిన్న రేవెల్లి. పెద్దరేవెల్లి. కేతిరెడ్డిపల్లి. ఉడిత్యాల. మోతీగనాపూర్ గ్రామాలలో ఉన్న రైతు వేదిక భవనాలలో ఏ ఒక్కనాడు కూడా రైతులు సమావేశాలు ఏర్పాటు చేసుకోలేదు నాటి నుండి నేటి వరకు నిరుపయోగంగా ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.

సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలి: కలెక్టర్



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్

ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా గ్రామ,మండల,జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.గురువారంసీఎం కప్ పోటీల నిర్వహణ సన్నద్ధత పై మహబూబ్‌నగర్ పట్టణంలో ఇండోర్ స్టేడియంలో జిల్లా అధికారులు, ఎంఈఓలు, వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడా సంఘాలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయి క్రీడా కాదులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీ లలో జిల్లా క్రీడాకారులు పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి జిల్లాకు మెడల్ తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగాఈ నెల 7 నుండి 2025 జనవరి 2 వరకు గ్రామ, మండల,జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి వరకుసీఎం కప్ క్రీడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో భాగంగా ఈనెల 7,8తేదీలలో గ్రామాలల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 10 నుండి 12 వరకు మండల స్థాయిలో, ఈ నెల 16 నుంచి 21 వరకు జిల్లా స్థాయిలో,ఈ నెల 27 నుండి 2025 జనవరి 2 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఇందుకు గాను గ్రామ,మండల,జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్థాయి కమిటీ లో పంచా యతీ కార్యదర్శి చైర్మన్ గా,, హెడ్మాస్టర్ మెంబర్ కన్వీనర్ గా,,పీఇ.టి./పిడి, సీని యర్ ఆటగాడు వీఆర్. ఓ/వి. ఎ.కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు. మండల స్థాయి కమిటీ లో ప్రత్యేక అధికారి అధ్యక్షతన, ఎంపీడీవో కన్వీనర్‌గా, తహసీల్దార్, ఎంఈఓ/గెజిటెడ్ హెచ్.ఎం.,సబ్ ఇన్స్పెక్టర్, స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి ,సీనియర్ ఆటగాడు సభ్యులుగా ఉంటారని చెప్పారు. పట్టణ స్థాయిలో మున్సిపల్ చైర్మన్ చైర్మన్ గా,మున్సిపల్ కమిషనర్ కన్వీనర్‌గా,తహసీల్దార్, ఎంఈఓ/గెజిటెడ్ హెచ్.ఎం.,సబ్ ఇన్‌స్పెక్టర్ , స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి ,సీనియర్ ఆటగాళ్లసభ్యులుగా ఉంటారని చెప్పారు. జిల్లా స్థాయి కమిటి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ,ఎస్పీ వైస్ చైర్మన్ గా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కోవైస్ చైర్మన్ గా ఉంటారని, స్పెషల్ ఆఫీసర్, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు, డిఈఓ, జిఎం ఇండస్ట్రీస్, మున్సిపల్ కమిషనర్, ఎస్‌జిఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కమిటీలో సభ్యులుగా ఉంటారని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్పీ రాములు,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్, మహబూబ్ నగర్మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా క్రీడలు యువ జన అధికారి ఎస్ శ్రీనివాస్,జిల్లా పౌర సంబంధాల అధికారి పి. శ్రీనివాస్, డీపీఓ పార్థసారథి, ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.పి. వెంకటేష్, అసోసియేషన్ల కార్యవర్గ సభ్యులు బాల్‌రాజ్,రాజవర్ధన్, జగన్ మోహన్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

- ఎమ్మెల్యేకు ఆటో యూనియన్ నాయకుల వినతి

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మహబూబ్ నగర్



ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ నాయకులు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మర్యాదగా పూర్వకంగా కలిశారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన విధంగా ఆటో కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు, ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12వేల ఆర్థిక సాయం అందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతుందన్నారు.ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరారు.ఆటో కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు వి.రాములు యాదవ్, పట్టణ అధ్యక్షులు షేక్ బాబుమియా, హాష్మి తదితరులు పాల్గొన్నారు.



8న వామపక్షాల ఆధ్వర్యంలో సదస్సు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

మతోన్మాద, విద్వేష శక్తుల నుంచి తెలంగాణను రక్షించుకోవాలని, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా సదస్సు జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి లక్ష్మయ్య పిలుపు నిచ్చారు.గురువారం హన్వాడ మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాసమస్యలు పరిష్కరించకుండా, కులం మతం పేరుతో, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ, కాలం గడుపుతుందన్నారు. ధరలు, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించకుండా,హిందూ ముస్లింల మధ్య తగాదాలు పెడుతుందన్నారు.బంగ్లాదేశ్లో హిందువులపై దాడి జరిగితే తెలంగాణలో ఆందోళన చేస్తున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో దళితులు గిరిజనులపై దాడులు హత్యలు జరుగుతే ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో 121 కుల దురంకార జరుగుతే, 119 హత్యలపై స్పందించకుండా, హైదరాబాదులో జరిగిన నాగరాజు హత్యపై మాత్రమే స్పందించారన్నారు.ఎందుకంటే నాగరాజును చంపింది ముస్లింలు కాబట్టి, మిగతా 119లో చనిపోయింది హిందువులు కాదా ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజల్ని చైతన్యం చేయడం కోసం జరుగుతున్న సదస్సుకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులుటంకర రాములు, ఎంరాములు,అంజలయ్య మధురయ్యతదితరులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి కాంగ్రెస్

- త్వరలోనే రైతు భరోసా , ఇందిరమ్మ ఇళ్లు
- ఎమ్మెల్యేలు అనిరుద్ రెడ్డి. వాకాటి శ్రీహరి



నవతెలంగాణ- నవాబ్‌పేట

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి రైతుల పక్షపాతిగా నిలిచిందని ఎమ్మెల్యేలు అనిరుద్ రెడ్డి,వాకాటి శ్రీహరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలాజీ మార్కెట్ యార్డులో మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో భాగంగా పాలకవర్గం కమిటీ చైర్మన్ గా హరలింగం ముదిరాజ్ వైస్ చైర్మన్‌గా తులసి రాంనాయక్ లు 14డైరెక్టర్ లతో జిల్లా మార్కెట్ అధికారి బాలమణి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అనిరుద్ రెడ్డి,వాకాటి శ్రీహరి మాట్లా డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్స రం లోపే ఇచ్చినహామీలను అమలు చేస్తూ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గత పది సంవత్సరాలపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోకుండా 60 వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ తో ప్రభుత్వం ఏర్పడి గడచిన పదేళ్లపాటు కేసీఆర్ కుటుంబమే వేలకోట్లు దోచుకుని ఐదు లక్షల కోట్ల అప్పులు మిగిలించిందని వారన్నారు.ప్రజా సంక్షేమం కోసం పట్టించు కోకుండా లక్షల కోట్ల రూపా యలు ప్రాజెక్టుల పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఇచ్చిన ఆరు హామీలను అమలు చేసే దిశగా పనిచేస్తుందన్నారు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ,ఉచిత 200 యూనిట్ల విద్యుత్ సరఫరా, 500 కే గ్యాస్ సబ్సిడీ రైతు రుణమాఫీ తో పాటు త్వరలో ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా లబ్దిదారులను గుర్తించే దిశగా పనిచేస్తుందన్నారు. గడిచిన సంవత్సరంలోనే దాదాపు 1000 కోట్ల అభివృద్ధి నిధులు కూడా తీసుకురావడం జరిగిం దన్నారు. రోడ్ల మహర్దశకు ప్రభుత్వ భవనాల శంకు స్థాపనకు ప్రత్యేక నిధులు కేటా యించి అభివృద్ధి పథంలో నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పార్టీ పేదల పార్టీ అని అన్నారు. వచ్చే గత వచ్చే స్థానిక ఎన్నికల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేసి బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు.పార్టీలో అంతర్గత విభేదాలు లేకుండా సమన్వయ పరిచే దిశగా చర్యలు తీసుకుంటామని, ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎన్పీ వెంకటేష్, రంగారావు దుశ్యంత్ రెడ్డి, కాజామహేక్ వాహిద్, మహేష్ ,సదాశివరెడ్డి, నవాజ్ రెడ్డి ,వాసు యాదవ్, నీల్యానాయక్ ,శంకర్ నాయక్, వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్, మార్కెట్ సెక్రటరీ రమేష్ మీనాక్షి , అన్వర్, మైనుద్దీన్ ,కోట్ల రాజు కాజా మైనోద్దీన్, సల్లావుద్దీన్, బాలరాజ్ ,అజహర్,అలీ వెంకటేష్ గౌడ్, భూపాల్ రెడ్డి ,ధారా భాస్కర్ ,బంక మల్లేష్ కొల్లి నర్సింహులు ,రవిందర్ రెడ్డి, బంక వెంకటయ్య, బంక ఆంజనేయులు, చిర్పసత్యం, అంబదాస్ నాయక్,ఎండీ ఉమర్ సంతోష్ నాయక్, ప్రేమ్ కుమార్ నాయక్, సురేష్ కృష్ణయ్యగౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బంజారా రాజకీయ గురువు వసంతరావు నాయక్



నవతెలంగాణ- నవాబ్‌పేట

వసంతరావు నాయక్ నాయకత్వం గ్రామీణ ప్రాంతాల నుంచి ఉద్భవించింది. వసంతరావు నాయక్ మహారాష్ట్ర సామాజిక, ఆర్థిక, రాజకీయ, వ్యవసాయ ,విద్యా నిర్మాణం లో గణనీయమైన కృషి చేశారు.మహారాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేస్తూనే సామాన్యులపై దృష్టి సారిస్తూ తన అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లారు. భారతీయ సమాజానికి రైతులు వెన్నెముక. 'రైతు బతికితేనే దేశం బతుకుతుంది' అనే నమ్మకాన్ని వసంతరావు నాయక్ నిలకడగా కొనసాగించడం గమనించవచ్చని తెలిపారు. రాజకీయ రంగంలో సాధారణ పౌరుడిని ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగంగా మార్చడానికి ప్రజాస్వామ్య వికేంద్రీకరణపై ఆయన ఉద్ఘాటించారు. ఆయన కృషి వల్ల మహారాష్ట్రలో పంచాయత్ రాజ్ వ్యవస్థ నిర్మాణం చాలా సులువైంది. వసంతరావు నాయక్ మంత్రిగా ముఖ్య మంత్రిగా పనిచే స్తున్నప్పుడు మహారాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని సాధిం చడానికి అనేక వినూత్న పథకాలను నిరంతరం అమలు చేశారు. అందుకే వ్యవసాయ రంగంలో ఆయన చేసిన కృషిని 'హరిత విప్లవం'అని పిలుస్తారు. వసంతరావు నాయక్ తన తెలివితేటలు స్వయం కృషితో 11 సంవత్సరాలకు పైగా మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఒక చిన్న గ్రామం నుండి తన స్వంత జీవితాన్ని తరలించేటప్పుడు, అతను మొత్తం మహారాష్ట్ర భారతదేశంలో తన కార్యకలాపాల యొక్క ముద్రను సృష్టించాడన్నారు.ఈ కార్యక్రమంలో గోర్ శిక్వాడి- గోర్ సేన కోఆర్డినేటర్ ,అధ్యక్షులు సంతోష్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ చైర్మన్ నీల్య నాయక్, ఎస్టీ సెల్ చైర్మన్ జాను నాయక్,లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవాధ్యక్షులు శంకర్ నాయక్,కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్,లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు వర్త్యా తులసి రామ్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేతవత్ శంకర్ నాయక్, కొల్లూరు విస్లావత్ సేవ్య నాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ అంబదాస్,మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ భాగస్ నాయక్, ప్రధాన కార్యదర్శి విశ్లవత్ మాంగ్య నాయక్, ఠాగూర్ నాయక్, పాండు నాయక్,మల్లేష్ నాయక్, సెవ్య నాయక్,రమేష్ నాయక్, అంగూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

నూతన డ్రైనేజీ పనుల ప్రారంభం

- ప్రభుత్వ పాఠశాలలో కాంపౌండ్ వాల్‌ను ప్రారంభం
- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండలంలోని కుచర్కల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్‌ను, నూతన డ్రైనేజీలను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యపై ఎక్కువగా ఫోకస్ పెట్టి నాణ్యమైన విద్య అందించేలా కృషి చేస్తానన్నారు. తన చేతుల ద్వారా విద్యార్థులకు బూట్లు పంపిణీ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-గండీడ్/మహమ్మదాబాద్

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న ఘటన ఉమ్మడి మండలంలోని వెంకట్ రెడ్డి పల్లి గేటు దగ్గర గురువారం చోటు చేసుకుంది. మహమ్మదాబాద్ పోలీసుల వివరాల ప్రకారం వెంకట్ రెడ్డిపల్లి గేటు సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది అనుమానంతో 10 గంటల ప్రాంతంలో ఓ ఆటోను ఆపి తనిఖీ చేశారు.దాంట్లో 2 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఆటో డ్రైవర్ బోగారం కృష్ణయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ

నవతెలంగాణ-జడ్చర్ల



గురుకులాల్లో విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నరసింహులు నాగసాల వద్ద ఉన్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బాలుర పాఠశాలను స్థానిక కౌన్సిలర్ నవనీత కొండల్ కలిసి సందర్శించారు. విద్యార్థు లకు పోషక ఆహా రాన్ని అందించాలని ప్రిన్సిపల్ పారిజాతకు సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రఘురాం గౌడ్,కోట్ల ప్రశాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పిట్టల మురళీ, నర్సింలు,రాంమ్మోహన్, కొండల్, దానిష్,మసీయుద్దీన్, పరమటయ్య, ముఖిద్,అజహర్,హబీబ్, శీను,మోఇజ్, హసీబ్, మహమూద్, మతిన్,అఫ్రోజ్, అమీర్,మోయిజ్,వేణు,దాసు నాయక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శుక్రవారం | డిసెంబర్ 6, 2024 | www.navatelangana.com

నిర్దేశిత తేమశాతం వచ్చాకే తూకం వేయాలి

• అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్దేశించిన తేమశాతం వచ్చిన వెంటనే రైతుల నుంచి వరి ధాన్యాన్ని తూకం వేసి, ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. గురువారం శ్రీరంగాపురం మండల కేంద్రంలో పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అన్నారు. అవసరమైన టార్పాలిన్ కవర్లు, పిపిసిల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆయన నిర్వాహకులను ఆదేశించారు.

రైతుకు కాంగ్రెస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ -పెబ్బేరు



పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన రైతు ఎల్లారెడ్డి రూ.500 బోనస్ ద్వారా అత్యధికంగా రూ.1.70 లక్షలు అందుకోవడంతో గురువారం ఆయనను పెబ్బేరు మార్కెట్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీని వాస్ గౌడ్, జిల్లా ఎస్సీసెల్ మాజీ అధ్యక్షులు రాజశేఖర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కౌన్సి లర్ అశ్విని సత్యానారాయణ, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,బీసీ సెల్ నాయకులు రాములు యాదవ్, మైనార్టీ నాయకులు షకీల్, మండల సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి, వినయ్, రాము , నరేష్ నాయుడు,వెంకటన్న గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణ కోసం 100 రోజుల కార్యచరణ విజయవంతం చేయాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లాలో క్షయ వ్యాధిని నివారించేందుకు చేపడుతున్న 100 రోజుల కార్యచరణ ప్రణాళికను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. 100 రోజుల కార్యచరణ ప్రణాళికపై గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నిపుణులు జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు, మెడికల్ సూపర్వైజర్లకు వంద రోజుల్లో క్షయ వ్యాధిగ్రస్తులను ఏ విధంగా గుర్తించాలి. వైద్య పరీక్షలు, వైద్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధి పరీక్షలు లక్ష్యం మేరకు చేయనందువల్ల భారత వైద్య ఆరోగ్యశాఖ వనపర్తి జిల్లాలన క్షయ వ్యాధి సమస్యత్మక జిల్లాగా గుర్తించిందన్నారు. 2025 మార్చి 24 నాటికి దేశంలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా పారద్రోలడానికి 100 రోజుల కార్యచరణ చేపట్టిందని డిసెంబర్ 7 నుండి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క క్షయ వ్యాధిగ్రస్తులకు గుర్తించి వైద్యం చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు వైద్య సిబ్బంది గట్టిగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ శ్రీనివాస్ , ఉప వైద్య అధికారి డాక్టర్ బి శ్రీనివాస్ క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సా యినాథ్ రెడ్డి, డబ్ల్యూహెచ్ఓ స్టేట్ కన్సల్టెంట్ డాక్టర్ మహేష్, డాక్టర్ భాను ,కిరణ్, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు ,తదితరులు పాల్గొన్నారు.

100శాతం గ్రౌండింగ్ చేయాలి

వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్న బ్యాంకు రుణాలు ఈ నెల 21 నాటికి 100శాతం గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ ఆదర్శ సురభి బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాం కర్లతో ప్రత్యేక జిల్లా స్థాయి సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న జిల్లాకు ముఖ్యమంత్రి వచ్చే అవకాశం ఉందని అందులో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన ఎంఎస్ఎం, ఈపిఎం, ఈజీపి స్టాండ్ ఆఫ్ ఇండియా, ముద్ర, ,ప్రధానమంత్రి విశ్వకర్మ ,సంక్షేమ శాఖలకు సంబంధించిన సబ్సిడీ రుణాలు పీఎం స్వనిది, లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ కార్యక్రమం ఉంటుందని , అందువల్ల ఆయా పథకాల కింద 2019 నుండి దరఖాస్తు చేసుకొని మంజూరు చేయని దరఖాస్తుదారులకు రుణాలు మంజూరు చేసి చెక్కులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్, నాబార్డ్ డీడీఎం షణ్ముఖ చారి, సిజిటిఎంఎస్ ఈ మూర్తి, పిడి డీఆర్డీఏ ఉమా దేవి, బ్యాంకు మేనేజర్లు అధికారులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

గోపాల్ పేట మండం బుద్ధారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం జిల్లా వైద్య అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండి చదువు మీద శ్రద్ధ వహించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం ఆయన భోజనశాలను పరిశీలించి కూరగాయలు వంట సామాగ్రిని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుష్పలత, ప్రిన్సిపల్, ఆర్బీఎస్కె సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామం, క్రీడల్లో సాధన చేయాలి

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ -వనపర్తి రూరల్

విద్యార్థులు వ్యాయామం, క్రీడలను దినచర్యలో భాగంగా సాధన చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. గురువారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ వసతి గృహ విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడోత్సవాలను ఆయన ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడా ప్రాంగణంలో ప్రారంభించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. వసతి గృహ అంతర్గత క్రీడా పోటీల లోనే కాకుండా ప్రభుత్వం, అసోసియేషన్, నిర్వహించుచున్న మండల, జిల్లా, రాష్ట్రస్థాయి, సీఎం కప్ పోటీల్లో పాల్గొనాలని సూచించారు. దీనికొరకు సీఎం కప్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో వెనుకబడిన తరగతుల శాఖ జిల్లా అధికారి బీరం సుబ్బారెడ్డి, క్రీడల యు వజన శాఖ జిల్లా అధికారి సుధీర్ రెడ్డి, డిపిఆర్ఓ సీతారాం, పిడి శ్రీకాంత్, పీఈటీలు, వసతి గృహాల వార్డెన్ లు, సిబ్బంది, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు బీమా కార్డులు అందజేత



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య సిబ్బంది, వాటర్ మెన్లు, మున్సిపల్ సిబ్బందిని సన్మానించి, పీపీకిట్లు ,తపాలా శాఖ అందిస్తున్న "సమగ్ర రక్షణ ప్లాన్- వ్యక్తిగత ప్రమాదాల నుండి రక్షణ " క్రింద 10లక్షల బీమా కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, మునిసిపల్ కమిషనర్ శశిధర్ , వైస్ చైర్మెన్ విజయభాస్కర్ రెడ్డి , కౌన్సిలర్లు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలుశిక్ష

నవతెలంగాణ -మదనాపురం

మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి జైలు శిక్ష పడిందని ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల మేరకు అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన సాదిక్ ,వనపర్తి జిల్లా రాజనగరం గ్రామానికి చెందిన గోపాల్ గత నెల 19 వ తేదీన మద్యం సేవించి వాహనాలు నడుపూ పట్టు బడ్డారని వారిని వారిని గురువారం వనపర్తి జిల్లా కోర్టులో హాజరు పరుచగా జడ్జి జానకి వారికి 5రోజుల జైలు శిక్షను విధించినట్లు ఎస్సై తెలిపారు.

అర్హులకు అందేనా..?



• ఇందిరమ్మ ఇండ్ల కమిటీల్లో అధికార పార్టీ నాయకులే.. • లబ్ధిదారుల ఎంపిక పారదర్శకతపై అనుమానాలు • అర్హులైన నిరుపేదల ఆందోళన

నవతెలంగాణ-వీపనగండ్ల

ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ పథకం అమలుకు రంగం సిద్ధమైంది. ఈ పథకంలో లబ్ధిదారుల ఎంపికకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అం దులో భాగంగా గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం మొబైల్ యాప్ ను గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సహచర మంత్రులతో కలిసి ఆవిష్కరించారు. ఈ పథకంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శ కంగా ఉండేలా. అవినీతికి, రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన వారిని ఎంపిక చేసేందుకే ఈ యాప్ ప్రారంభించినట్లు వారు చెబుతున్నా ఇండ్లులేని నిరుపేదలు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అందుకు కారణం లేక పోలేదు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇల్లు లేని వారి కి సొంతింటి కల నెరువేరుస్తామని డబుల్ బెడ్‌రూం పథకం అమలు చేసినా అది కొన్ని నియోజక వర్గాలకే పరిమితం కావడంతో పాటు అందులో సొంత పార్టీ నాయకుల ప్రమేయంతో అర్హులకు దక్క లేదనే ఆరోపణలు ఉన్నాయి.



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో కొల్లాపూర్ నియోజకవర్గంలో 7మండలాలు ఉన్నాయి. మండలానికి 500 చొప్పున ఇండ్లు మంజూరయ్యే అవకాశం ఉంది. వీపనగండ్ల మండలంలో 14 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక్కో గ్రామ పంచాయతీకి దాదాపు 35 ఇండ్లు మంజూరయ్యే అవకాశం ఉంది. కాగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రె స్ ప్రభుత్వం గత డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజా పాలనలో ఆరు గ్యారంటీల అమలు కోసం ఒకే దరఖాస్తు ఫారంలో అన్ని పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించింది. అందులో వీపనగండ్ల మండల వ్యాప్తంగా సుమారు 8 వేలకు పైగా మం ది ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని అధికారులు చెబుతున్నారు. ఇందులో పెంకుటి ఇల్లు, మట్టి మిద్దెలు, పూరి గుడిసె, కిరాయి ఇండ్లలో నివాసం ఉంటున్న వారు దరఖాస్తు చేసుకునట్లు సమాచారం.

> నిరుపేదల సొంతిటికల నెరవేర్చడమే లక్ష్యమని.. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించేందు కోసం మొబైల్ యాప్ తేవడంతో పాటు, ఇందిరమ్మ కమిటీలను నియమించినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు చెబుతున్నా.. కమిటీల్లో అధికార పార్టీ నేతలే సభ్యులుగా ఉండడంతో తమకు ఇండ్లు మంజూరయ్యేనానని అర్హులైన నిరుపేదలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మంత్రికి వినతి

ఇటీవల గోవర్ధన గిరి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రా రంభోత్స వానికి వచ్చిన రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఓ మహిళ ఇల్లు మంజూరు చేయాలని వేడు కుంది. ఆలాగే మండలం లోని అనేక గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను కూలగొట్టి అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్న వారు ప్రతి గ్రామంలో 10 నుంచి 20 మంది ఉన్నారు. మాకు కూడా ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తే అప్పుల నుండి ఉపశమనం పొందే అవకాశం ఉంటుందని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. వర్షాకాలంలో భారీ వర్షాలకు పలు గ్రామాల్లో పదుల సంఖ్యలో మట్టి మిద్దెలు కూలిపోయాయి. ఇండ్లు కూలిపోయిన బాధి తులకు కూడా ఇండ్లు మంజూరు చేయాలని కోరుతున్నారు.

గ్రామ కమిటీలపై అనుమానం..

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అర్హులైన నిరుపేదలకే ఇండ్లు అందించేందుకు వీలుగా ప్రతి గ్రామం, వార్డుల వారిగా 'ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు ఏర్పాటు చేస్తామంది. ఇప్పటికే వీపనగండ్ల మండలంలోని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు జరిగింది.

ఈ కమిటీల్లో అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాత్రమే ఉన్నారు. నేటినుంచి నిర్వ హించే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శ కత ఉంటుందా లేదా అని మండలంలోని నిరుపేదలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో తాము పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశామని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తాము సూచించిన వారికే ఇండ్లు మంజూరు చేయాలని మండల నాయకులవద్ద పట్టు బట్టినట్లు సమాచారం. దీంతో ఇందిరమ్మ కమిటీల్లో అధికార పార్టీ వాళ్లే ఉండడంతో మాకు ఇండ్లు మంజూరు అవుతాయో లేదోనని అర్హులైన నిరు పేదలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇందిరమ్మ కమిటీల్లో ఇండ్లులేని నిరు పేదలకు స్థానం కల్పిస్తే అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని విన్నవించే ఆస్కారం ఉండేదని ప్రజా సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా గత ప్రభుత్వంలా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తుందా లేదా పార్టీ నాయకులు చెప్పిన వారికే ఇస్తుందా అనేది వేచి చూడాల్సిందేనని మండల ప్రజలు అంటున్నారు.

గుడిసెలో ఉంటున్నా



పూరి గుడిసెలో నివాసం ఉంటున్నా. ఇందిరమ్మ ఇల్లు కోసం ఏడాది నుంచి ఎదురు చూస్తున్నా. ఇల్లు మంజూరైతే కొత్తది కట్టుకుంటాం.

-ఈర్లదిన్నె సునీత, బొల్లారం

అర్హులందరికీ మంజూరు చేయాలి



ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి. సంబంధిత అధికారులు ఇంటింటికి తిరిగి లబ్ధిదారులను గుర్తించాలి. ఆర్థికంగా ఉన్న వారికి కాకుండా నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలి. గ్రామాల్లో కొంత మంది అప్పు చేసి ఇండ్లు నిర్మించుకున్నారు. వారికి కూడా ఇందిరమ్మ ఇంటి బిల్లు రూ. 5 లక్షలు ఇవ్వాలి.

-ఎం.కృష్ణయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు

కూలిన ఇండ్లకు మంజూరు చేయాలి



మండలంలోని పలు గ్రామాలలో వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు మట్టి మిద్దె ఇండ్లు కూలిపోయాయి. కూలిపోయిన ఇండ్ల బాధితులు ఇల్లు మంజూరు చేయాలని రెవెన్యూ గ్రామపంచాయతీ అధికారులకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి.

-సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించండి

• కలెక్టర్ సురభికి పెబ్బేరు మున్సిపల్ పాలకవర్గం వినతి

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు పురపాలికల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలంటూ కలెక్టర్ ఆదర్శ్ సురభికి మున్సిపాలిటీ పాలకవర్గం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి మాట్లాడుతూ పెబ్బేరు-వనపర్తి విస్తరణలో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు పెబ్బేరు పట్టణ పరిధిలో పిజెపి కెనాల్ వెంట ఉన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పరిధిలో ఉన్నటువంటి ఖాళీ స్థలాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెబ్బేరు సంత స్థలం 30 ఎకరాల 19 గుంటల భూమిని భూసేకరణ చట్టం ప్రకారం పూర్తిగా ప్రభుత్వ నిధుల చేత ఖరీదు చేసి మున్సిపల్‌కి అందించాలని కోరారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన కొందరు డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో నివసించేందుకు సుముఖంగా ఉన్నారని వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరామన్నారు. పెబ్బేర, వనపర్తి రోడ్డు పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని గత ప్రభుత్వ హయాంలో రోడ్డు విస్తరణ చేపట్టి డ్రైనేజీ పనుల కొరకు 2 కోట్ల 80 లక్షల వ్యయంతో టెండర్ అగ్రిమెంట్ చేసుకున్న కాంట్రాక్టర్ ఇప్పటివరకు పనులు మొదలు పెట్టడం లేదని అందుకు గల కారణం తెలుసుకొని పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి వీలైనంత త్వరలో అన్ని పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రెస్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్, మేకల సుమతి ఎల్లయ్య యాదవ్, గోపిబాబు, చిన్న ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యం ఉచితంగా అందించాలి

• ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ



నవతెలంగాణ- వనపర్తి రూరల్

పేద, మధ్య తరగతి ప్రజలందరికీ ఉచిత విద్య,వైద్యం, ఉపాధి కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, కల్పించాలంటూ ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రావ ఋకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం పేద వర్గాల ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు కల్పించకుండా, ప్రజాస్వామ్య బద్ధంగా కల్పించాల్సిన విద్య ,వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు, కల్పించ కుండా రాజ్యాంగ వ్యతిరేకంగా పరిపాలన చేస్తూ మూడు కోట్ల జనాభా గల బీసీ, ఎస్సీ, ఎస్టీ, ప్రజలందరినీ మోసం చేస్తుందన్నారు. 75 సంవత్సరాల నుంచి ఎస్సీ, ఎస్టీల అభివృద్ధిని పట్టించుకోకుండా పాలన చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి అమలుపరచకుండా కాలయాపన చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుపరచకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అణగారిన వర్గాల రక్తాన్ని తాగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే 5 గ్యారంటీలను అమలుపరచాలని లేకుంటే పాలన నుండి వై దొలగాలని డిమాండ్ చేశారు. రిలే దీక్షకు సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సమాజ్ వాది పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబు గౌడ్, వనపర్తి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మోహన్ కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అరవిందస్వామి, మేధావులు, విద్యావేత్తలు, కుల సంఘ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు కురుమన్న, అశోక్, నత్తి సుధాకర్, ఎల్లస్వామి ,నాగరాజు, ఈశ్వర్, స్వామి, కురుమన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరిశీలన





నవతెలంగాణ- వీపనగండ్ల

చిన్నంబావి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్ మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని నిర్లక్ష్యం చేయకూడదని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు, కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జగదీష్,నాయకులు సుధాకర్ నా యుడు, ఉమేష్ నాయుడు, బాలకృష్ణ పాల్గొన్నారు.

వనపర్తి బాలికల ఉన్నత పాఠశాలలో..

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన్నాన్ని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ పరిశీలించారు. విద్యార్థులను భోజనం ఏ విధంగా ఉంటుంది అని అడిగి తెలుసుకున్నారుజ అనంతరం ఆయన విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ సత్యం సాగర్, నక్క రాములు కాంగ్రెస్ నాయకులు శరవంద, వినోద్ తదితరులు పాల్గొన్నారు

సీఎంకప్ క్రీడలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ- వీపనగండ్ల

సీఎం కప్ 2024 సందర్భంగా గ్రామస్థాయిలో క్రీడాపోటీల్లో పాల్గొనే క్రీడాకారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తునట్లు ఎంఈఓ నరసింహ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శని,ఆదివారం గ్రామస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తునట్లు తెలిపారు. ఆసక్తిగల 15 సంవత్సరాల నుండి 36 సంవత్సరాల యువతీ యువకులు పేరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

మెరిట్ లిస్టు అన్‌లైన్‌లో ఉంచాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం పోస్టుల మెరిట్ లిస్టును అన్‌లైన్‌లో పొందుపరచాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో సంబంధిత అధికారులకు ఆదేశించారు. మెరిట్ లిస్టు అన్‌లైన్‌లో చూసేందుకు వెబ్సైట్ www. wanapatthy. Telangana.gov.in లో చూడాలని మరిన్ని వివరాలకు ఫోన్ నెం బర్ 863 9397082, 855580 2369 లను సంప్రదించాలని పేర్కొన్నారు.

వికలాంగుల స్కూటీ కోసం దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ -పెబ్బేరు

వికలాంగుల స్కూటీల మంజూరు కోసం శుక్రవారం సాయంత్రం లోపు వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యా లయంలో దరఖాస్తు చేసుకోవాలని శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి పెబ్బేరు మండలంలోని గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాలోని వికలాంగులు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా భూమిరెడ్డి శ్రీకృష్ణ వర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలం అజ్జకోలు గ్రామానికి చెందిన భూమిరెడ్డి శ్రీకృష్ణ వర్ధన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన యూత్ కాంగ్రెస్ ఫలితాల్లో రాష్ట్ర కార్యదర్శిగా 6516ఓట్లతో ఎన్నికైనట్లు తెలిపారు. ఇంతవరకు ఎన్ఎస్ యూఐ విభాగంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా,వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ ఎంతో కృషిని అందించినట్లు సూచించారు. ప్రస్తుతం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందన్నారు. తన ఎన్నికకు .సహకరించిన దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డికి, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇచ్చిన హామీలని తక్షణమే అమలు చేయాలి

• ఎన్పీఆర్డీ రాష్ట్ర కమిటీ సభ్యుడు చెన్నయ్య

నవతెలంగాణ- మదనాపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర కమిటీ సభ్యులు కోటకొండ చెన్నయ్య అన్నారు. వికలాంగుల ఐక్య వేదిక కమిటీ పిలుపు మేరకు గురువారం మదనాపురం మండల కేంద్రంలో ఎంపిడిఓ ప్రసన్న కుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన వెంటనే రూ.4వేల పింఛన్‌ను రూ.6వేలకు పెంచి అండగా నిలబడుతామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయక పోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం చొరవ చూపి రూ.6 వేల పింఛన్ అమలు చేసి వికలాంగులకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు వేణుగోపాల్, చెంద్రాయుడు, నాగమ్మ, పరుషరాములు, కృష్ణ, కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శుక్రవారం | డిసెంబర్ 06, 2024 | www.navatelangana.com

బోధనాభ్యసన సామాగ్రిని ఉపయోగించి పాఠ్యాంశాలను బోధించాలి : డీఈఓ



నవతెలంగాణ -తెలకపల్లి

ప్రతి ఉపాధ్యాయుడు విద్యాసంవత్సరంలో విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, దానికి ఉపకరించే బోధనాంశాలు, బోధన పద్ధతులు, వాటికి పట్టే సమయం, కావాల్సిన బోధనాభ్యసన సామగ్రి, మూల్యాంకనం తదితర అంశాల రూపకల్పను విధిగా చేసుకోని ప్రణాళికబద్ధంగా పాఠ్యాంశాల విద్యా బోధన కొనసాగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని రామ్‌రెడ్డిపల్లి, చిన్న ముద్దునూరు ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు అందించారు. అనంతరం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని నాగనూల్ గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, ప్లే గ్రౌండ్ పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన సన్న బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండే కూరగాయలను పరిశీలించారు. వండేందుకు సిద్ధంగా ఉంచిన కూరగాయల నాణ్యతను పరిశీలించారు. కోడిగుడ్లు బాగున్నాయో, చెడిపోయాయో అని తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆహార పదార్థాలు, భోజనం వండేందుకు వినియోగించే పదార్థాలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు విద్యార్థినులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య గురించి డీఈఓ ఆరా తీశారు. చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే సెక్టోరియల్ అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. రానున్న ఇంటర్మీడియట్ పదో తరగతి పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని డీఈఓ సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ చొరవతో కార్మికుల ఏరియర్స్ విడుదల

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి చొరవతో మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ విడుదల అయినట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో పనిచేస్తున్న 120 మంది సిబ్బందికి గత మూడేళ్ల క్రితం అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచడం జరిగింది. ఆ వేతనాలు పెంచిన సందర్భంగా వారికి రావాల్సిన ఏరియర్స్ చెల్లిం చకుండా అధికారులు డబ్బులు లేవనే సాకుతో బడ్జెట్ లేదని సాకుతో కార్మికులను తీవ్రమైన ఇబ్బందులు గురి చేస్తూ వారికి ఏరియర్స్ చెల్లించకుండా ఇబ్బంది గురి చేశారని అన్నారు. ఈ ఏరియర్స్ కోసం గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని ఎన్నోసార్లు కలిశాం. గతంలో పనిచేసిన కమిషనర్లను కలిసిన అప్పుడు ఇస్తాం.. ఇప్పుడు ఇస్తామని కాలం గడపారు. గాని కార్మికులకు రావాల్సిన డబ్బులు మాత్రం రాలేదన్నారు. ఈ ఏరియర్స్ కోసం ఎన్నో దఫాలుగా ఆందోళనలు నిర్వహించిన అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించలేదన్నారు. గత నవంబర్ నెలలో ఏరియర్స్ చెల్లించాలని నిరవధిక సమ్మెకు పూనుకుంటే ఎమ్మెల్సీ నాకు కొంచెం టైం ఇవ్వండని విజ్ఞప్తి చేయగా ఆ విజ్ఞప్తిని స్వీకరించి మున్సిపల్ కార్మికుల సమ్మెను వాయిదా వేయడం జరిగింది. ఆ పోరాట ఫలితంగా ఎమ్మెల్సీ చొరవతో కార్మికులకు రావాల్సిన 35 లక్షల ఏరియర్స్ కార్మికులకు అందాయని ఈ నిధుల కోసం ఎంతో ప్రయత్నం చేసిన ఎమ్మెల్సీకి గురువారంజిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కార్మికుల ఘనంగా సన్మానించారు.భవిష్యత్తులో మీరు మరింత కష్టపడి పని చేస్తే మీకు రావాల్సిన డబ్బులు తప్పకుండా చెల్లించే విధంగా ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి కే.గీత, యూనియన్ అధ్యక్షులు శేఖర్, కోశాధికారి సంధ్య, కార్మికులు పాల్గొన్నారు.

లేబర్ కోడులు వెంటనే రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్



నవతెలంగాణ-కొల్లాపూర్

కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లేష్ అధ్యక్షన సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు చేస్తుందని, దీన్ని తిప్పుకొట్టడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఆయన కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, మధ్యాహ్న భోజనం తదితర రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు వెంటనే రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్‌కొల్లాపూర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బాలస్వామి, మాబు, అంగన్వాడీవర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు హుస్సేన్ అమ్మ, జీపీ వర్కర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను కాపాడుదాం

- కో-ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-తెలకపల్లి

బాలల హక్కులను ప్రతి ఒక్కరు కాపాడాలని కోనేరు సంస్థ ఏరియా కో-ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రాకొండ గ్రామంలో బాలల హక్కుల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు అక్రమ రవాణాకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని బాలలపై జరుగుతున్న దాడులు అగాయిత్యాలు జరగకుండా పోరాడవలసిన బాధ్యత తమపై ఉందని అన్నారు.

ఎక్కడైనా పిల్లల వేధింపులకు అక్రమరవాణా, బాల్య వివాహాలు, బాలలతో పనులు చేయిస్తే వెంటనే 1098, 100 నంబర్లకు కాల్ చేయాలనీ కోరారు. కార్యక్రమంలో కోనేర్ సంస్థ మొబులేజరు రజిత, అంగన్వాడీ టీచర్ వసంత, గ్రామస్తులు కృష్ణయ్య, చంద్రమ్మ, నిరంజన్, గోవర్ధన్ రెడ్డి, సహీన్స్, కమలమ్మ, నాగమ్మ, రామచంద్రయ్య, రాజు, రమేష్, అలివేల తదితరులు పాల్గొన్నారు.



'నల్లసూర్యుడు మండేలా'



నవతెలంగాణ-బిజినేపల్లి

ప్రపంచవ్యాప్తంగా జాతి విముక్తి పోరాటాలకు వెలుగు బాటలుపరిచిన నల్ల సూరీడు, దక్షిణాఫ్రికా గడ్డపై నిలిచి ప్రపంచానికి మహాత్ముడు మండేలా అని మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాం ప్రకాష్ అన్నారు. గురువారం మండలంలోని గంగారం ఉన్నత పాఠశాలలో మన కాలపు మహాత్ముడు నోబెల్ బహుమతి గ్రహీత నెల్సన్ మండేల 11వ వర్ధంతి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దక్షిణాఫ్రికాలో శతాబ్దాలుగా కొనసాగిన జాతి వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించిన నెల్సన్ మండేలా జాత్యహంకార శ్వేతజాతి ప్రభుత్వం పాటిస్తున్న వివక్షను నిరసిస్తూ ఉద్యమించి నల్లజాతికి విముక్తి కలిగించిన ఉద్యమ వీరుడన్నారు. ప్రజలను విముక్తి చేయడం కోసం పోరాడిన ప్రపంచంలోని అతి కొద్ది మంది ప్రముఖులలో ఆయన మొదటి అన్నారు. అహింసా మార్గం ఆ పోరు నడిపిన మహాత్మా గాంధీ, నిమ్నకులాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బహుజన కులాల ప్రజలకు నిమ్న జాతులకు విద్యను అందించాలనే సంకల్పంతో విద్యాదానం చేసిన మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో దక్షిణాఫ్రికాలో నల్లజాతి హక్కుల కోసం పోరాటం చేసి ప్రపంచాన్ని కదిలించిన పోరాటయోధుడని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ రాజప్ప మహమూద్ అశోక్ కుమార్ కొములయ్య శ్రీకాంత్ రెడ్డి ఇందుమతి ఊర్మిళ విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు వచ్చే రైతులకు నమ్మకం కలిగిస్తాం

- మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వావిలాల మనీలా సంజీవ్ యాదవ్
- రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి
- మధ్య దళారీల ప్రమేయం లేకుండా చూస్తాం



నవతెలంగాణ-కల్వకుర్తి

వ్యవసాయం మార్కెట్‌కు వచ్చే రైతులకు నమ్మకం కలిగించే విధంగా పాలన అందిస్తామని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ వావిలాల మనీలా సంజీవ్ యాదవ్ అన్నారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన ఆమె గురువారం నవ తెలంగాణతో మాట్లాడారు. వ్యవసాయం మార్కెట్లో జరిగే లావాదేవీలలో ఎలాంటి మోసం లేకుండా చూసేందుకు తగు చర్యలు తీసుకుంటానని చెప్పారు. రైతులు పండించిన పంటలను మధ్య దళారీలకు విక్రయించి మోసపోకుండా నేరుగా వ్యవసాయ మార్కెట్‌కు తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని ఆమె సూచించారు. మార్కెట్ ఆవరణలో ఉండే కమిషన్ ఏజెంట్లు నిబంధనల ప్రకారం నడుచుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. తూకాలలో మోసాలు జరిగితే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. గతంలో మాదిరి కాకుండా మార్కెట్ కమిటీ ద్వారా స్వచ్ఛమైన పాలన అందించి రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆమె స్పష్టం చేశారు. ఎలాంటి అక్రమాలకు, అవినీతికి తావు లేకుండా రైతులకు సహాయం, సహకారం అందించేందుకు మా వంతు ప్రయత్నిస్తామని తెలిపారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులతోపాటు, మార్కెటింగ్ శాఖ అధికారుల సైతం రైతులకు మేలు జరిగే విధంగా నిర్ణయాలు తీసుకున్న విధంగా ప్రయత్నిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఈ కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. రైతులు పండించిన సన్నాలకు రూ.500 ప్రోత్సాహకం అందిస్తున్నారని,ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కమిషన్ ఏజెంట్లు ఎక్కడైనా మోసాలకు పాల్పడితే రైతులు నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. కూరగాయల మార్కెట్ విషయంలో సైతం దృష్టిసారిస్తామని అక్కడ కమిషన్ ఏజెంట్లు నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన కమిషన్ వసూలు చేయాలని రైతులకు నిజమైన రసీదులు అందించాలన్నారు. కూరగాయల వేలం సందర్భంగా రైతులకు బుక్క చిట్టీలు ఇస్తే సరిపోదని కచ్చితంగా ప్రభుత్వం రూపొందించిన చిట్టిలను అందించాలని అన్నారు. ఇకపై ప్రతిరోజు మార్కెట్‌లో జరిగే లాభాదేవిలపై నిఘా ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్‌సర్పన్ పదవి రావడానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



పాడి పశువులలో ఉత్పాదకత పెంచాలి

- అదనపు కలెక్టర్ దేవ సహాయం

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

పాడి రైతులు పాడి పశువులలో ఉత్పాదకతను పెంపొందించుకోవడానికి పశువైద్యాధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం అన్నారు. పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం, పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్, పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, విజయ డెయిరీ ఆధ్వర్యంలో కల్వకుర్తి, మిడ్జిల్, వెల్దండ మండలాలలోని వివిధ గ్రామాలలో గురువారం పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరానికి హాజరై ఆయన మాట్లాడుతూ శిబిరాల్లో ఎదకు రాని పశువులకు, చూడి నిలవని పశువులకు, గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు, దీర్ఘకాల వ్యాధులు ఉన్న పశువులకు, శస్త్ర చికిత్సలు అవసరమైన పశువులకు నిపుణులైన వైద్యులు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డా.జీవీ.రమేష్, ఎస్ఎస్ఎస్ ఇంచార్జీ డా.వెంకటరమణ, డా.కేసీఎస్.రెడ్డి, విజయడైరీ డీడీ ధనరాజ్, డా.పద్మజ, డా.సురేఖ, డా.లక్ష్మి, డా.రాజేష్, నాగరాజ్, శివ, సంతోష్, ప్రవీణ్, పల్లివి, సుష్మా, ఆశోక్, పశు వైద్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, విజయ డెయిరీ సిబ్బంది, అధ్యక్షులు పాల్గొన్నారు.



ఊరుకొండ : మండల పరిధిలోని ఇప్పపహాడ, జకినాలపల్లి, గుండ్ల గుంటపల్లి, బొమ్మరాశి పల్లి గ్రామాలలో పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్, పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, విజయ డెయిరీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. పశు వైద్య శిబిరాలకు ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ దేవ సహాయం మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ ఇంచార్జీ డాక్టర్ వెంకటరమణ, విజయడైరీ డీడీ ధనరాజ్, డాక్టర్లు కేసీఎస్.రెడ్డి, పద్మజ, సురేఖ, లక్ష్మి, రాజేష్, నాగరాజ్, శివ, సంతోష్, ప్రవీణ్, పల్లివి, సుష్మా, ఆశోక్, రాకేష్ కుమార్, నాగరాజు, పశు వైద్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, విజయ డెయిరీ సిబ్బంది, అధ్యక్షులు, పాడి రైతులు పాల్గొన్నారు.



నిందితున్ని కఠినంగా శిక్షించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

పోలీసు నాగమణి కులదురహంకారహత్యకు పాల్పడిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాంతర వివాహం చేసుకుందని అగ్రకుల దురహంకారంతో పోలీస్ కానిస్టేబుల్ నాగమణిని తన సోదరుడు పరమేష్ కులదురహంకార హత్యకు పాల్పడ్డాడన్నారు. తక్షణమే పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామానికి చెందిన కొంగరి నాగమణి అనే కానిస్టేబుల్ నవంబర్ 10న యాదగిరి గుట్టలో శ్రీకాంత్ అనే దళిత యువకుడిని కులాంతర వివాహం చేసుకుంది నాగమణి తల్లి, తండ్రి లేరు. ఆ కుటుంబానికి కొంత ఆస్తి ఉంది. తక్కువ కులం వాడిని పెళ్లి చేసుకోవడమే కాకుండా ఆస్తిలో వాటా తీసుకుంటుందని నాగమణి తమ్ముడు ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. తక్కువ కులం వాడిని పెళ్లిచేసుకుంటావా అంటూ డ్యూటీకి వెళ్తున్న కానిస్టేబుల్ నాగమణి తోబుట్టువైన తన తమ్ముడు పరమేష్ కారుతో వెనుక నుంచి స్కూటీని ఢీకొట్టి వేట కొడవలితో నరికి చంపాడన్నారు. ఈ దారుణ ఘటన అగ్రకులదురహంకారంతో జరిగిందన్నారు. ఈ హత్యకు ప్రోత్సహించిన వారిని హత్య చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుడి వివాహం చేసుకున్నందుకు హత్య చేసిన పరమేష్‌పై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసుతోపాటు హత్యానేరం కింద కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నాగమణి భర్త శ్రీకాంత్ కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పిస్తూ శ్రీకాంత్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు శ్రీనివాస్, రాములు, కృష్ణ, చంద్రయ్య, చిన్నయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన





నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకుని రైతులకు నేల ప్రాముఖ్యత, భూసార పరీక్షల ప్రాముఖ్యత, మట్టి నమూనాలు సేకరించే విధానం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ మండల వివిధ గ్రామాల వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ పంటలకు విపరీతంగా రసాయన ఎరువులు వాడటం వలన నేల ఆరోగ్యం దెబ్బ తింటుందని, నేలతో పాటు మనుషుల ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని, రసాయన ఎరువుల బందు చేసి సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులతో సేంద్రియ వ్యవసాయం చేసి నేలను పరిరక్షించి భావితరాలకు అందించాలని కోరారు. అదేవిధంగా భూసార పరీక్షలకు మట్టి నమూనా సెకరించే విధానంపై డెమో ప్రదర్శించారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మండల వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ యాదవ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తాడూరు : ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా మండలం ఇంద్రకల్ గ్రామం రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం పాలెం వారి సమక్షంలో సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ప్రాంతీయ వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ విజయ లక్ష్మి, డాక్టర్ దివ్య మాట్లాడారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారిశ్రీకాంత్, రైతులున్నారు.

ఉప్పునుంతల : మండల కేంద్రంలో గురువారం రైతు వేదిక యందు ఏర్పాటు చేసిన నేల భూమి దినోత్సవంలో మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



వెల్దండ : మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోప్రపంచ మృతిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ నేలను కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, స్థిరమైన సజీవ వనరుగా అందించడం మన బాధ్యత అన్నారు. నేల రకాలను బట్టి పంటలు వేస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు.

వంగూరు : ప్రపంచ మృత్తిక(నేలల) దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని వంగూరు, గాజర గ్రామాలలోని రైతులకు మట్టి పరీక్ష కోసం నమూనాలను సేకరించే పద్ధతి గురించి ఏఓ ప్రియదర్శిని వివరించారు. అలాగే వంగురు మండలంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు భూమి ఆరోగ్యం, రక్షణ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రావణి, జైపాల్, రైతులు పాల్గొన్నారు.

శ్రీరాములుకు సీపీఐ(ఎం) నాయకుల పరామర్శ



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు శ్రీరాములు అనారోగ్య కారణంగా పక్షవాతం కాళ్ళు, చేతులు పడిపోయి నీమ్స్‌లో వైద్యం తీసుకొని తన స్వగృహానికి వచ్చారు. గురువారం విషయం తెలుసుకున్న జిల్లా కార్యదర్శి పర్వతాలు పరామర్శించి ఆరోగ్య సమస్యల పట్ల అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు శివ కుమార్, మండల కార్యదర్శి నాగరాజు పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు.

మహేష్‌కు మూడు ప్రభుత్వ ఉద్యోగాలు



నవతెలంగాణ-అచ్చంపేట

ఉప్పునుంతల మండలం మొల్గర గ్రామ పంచాయతీకి చెందిన జి.మహేష్ అనే యువకుడు 2017లో ఎస్జీటీ ప్రభుత్వ టీచరుగా ఉద్యోగం సాధించాడు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్‌గా మరో ఉద్యోగం సాధించాడు.మళ్లీ ఇప్పుడు జూనియర్ లెక్చరర్ ఫలితాలలో విజయం సాధించి జూనియర్ లెక్చరుగా ఎంపికయ్యాడు. ఒక ప్రభుత్వ ఉద్యోగం వస్తే చాలు అనుకునే ఈ రోజులలో పట్టుదలతో కృషితో మూడు ఉద్యోగాలు సాధించి నేటి సమాజంలో యువతకు ఆదర్శంగా నిలిచాడు. మహేష్ మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు అతని స్నేహితులు, శ్రేయోభిలాషులు వర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

డాక్టర్ నాగేశ్వరికి ఎమ్మెల్సీ అభినందన



నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని బొప్పపల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన వైద్యురాలిగా డాక్టర్ నాగేశ్వరి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించి మంచి పేరు తెచ్చుకోవాలని నాగేశ్వరుని ఆశీర్వదించి కోరారు.బొప్పల్లి ప్రాథమిక ఆస్పత్రిలో బాధ్యతను స్వీకరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సొంత మండలం తెల్కపల్లిలోని బొప్పపల్లి గ్రామానికి మెడికల్ ఆఫీసర్‌గా మొదటి పోస్టింగ్ రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అనంతరం ఆఫీస్ సిబ్బందితో కలిసి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పుట్టినరోజు సందర్భంగా ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ఏఎన్ఎం నిరంజనమ్మ, ఆశ వర్కర్లు సునీత,సంతోష, మంజుల, మాజీ ఎంపీటీసీ మొగిలి నిరంజన్, అల్వాల తిరుపతయ్య, మల్లేష్ యాదవ్, అల్వాల సుల్తాన్, నేరడి మల్లేష్, కురుమయ్య, గ్రామస్తులున్నారు.

వెల్దండ వైద్యాధికారిగా ఎన్.సింధు



వెల్దండ :మండల ప్రభుత్వ వైద్యాధికారిగా ఎన్.సింధు గురువారం బాధ్యతలు చేపట్టారు. కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్యురాలిగా పనిచేసిన సింధు ఇటీవల ప్రభుత్వం రెగ్యులర్ వైద్యులను నియమించింది. ఇందులో భాగంగా వెల్దండ రెగ్యులర్ వైద్యురాలిగా సింధు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యురా లు సింధు మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికి అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

ప్రగల్భాలు కాదు.. అభివృద్ధికి పెద్దపీట

- కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్
- నిధులు రాలేదన్న మాట అవాస్తవం
- నాగర్‌కర్నూల్ అభివృద్ధికి ఇప్పటికే రూ. వెయ్యి కోట్లు..



మేము ప్రగల్భాలు పలకము. మాకు చెప్పింది చేసే అలవాటు తప్ప ప్రచార దాంబికాలు మా దగ్గర లేవు. ప్రతిపక్షాలు నిధులు రాలేదని చెబుతున్నారు. ఇప్పటికే రూ. వెయ్యి కోట్లకు పైగానే నిధులు వచ్చి నియోజకవర్గంలో పనులు జరుగుతుంటే ప్రజలను తప్పు దోవ పట్టించే విదంగా నాయకులు మాట్లాడుతున్నారు. నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధికి ప్రజలతో పాటు ప్రతిపక్షాలు మేధావులు, ప్రజాసంఘాల వారు సహకరించాలని కోరుతున్నాం. రాజకీయంగా మీరు సలహాలు సూచనలు ఇవ్వాలి తప్ప అభివృద్ధిలో రాజకీయాలు చేయడం బావ్యం కాదని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏదాది పూర్తి అవుతున్న సందర్భంగా నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవ : మీరు అధికారంలోకి వచ్చి ఏదాది పూర్తయిన సందర్భంగా మీరు చేసిన అభివృద్ధిపై ఎలా స్పందిస్తున్నారు?

ఎమ్మెల్యే : మేము ఎన్నికల ముందు ఏమి వాగ్దానాలు ఇచ్చామో అవి నెరవేర్చాం. ఇప్పటికే వాటి ఫలితాలు రాష్ట్ర ప్రజలు అనుభవిస్తున్నారు. 10ఏళ్ల పాటు అధికారంలో ఉండి ఓడిపోగానే ప్రతిపక్ష బీఆర్ఎస్ వారికి మతి భ్రమించినట్లయింది. వారు ఏమి మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదు. ప్రజలు విజ్ఞులు వారికి అన్ని తెలుసు. వారు రాజకీయాల కతీతంగా అభివృద్ధిని పరిశీలిస్తూ.. తగిన సమయంలో వారే తీర్పు చెబుతారు. వారి ఆశీస్సులు ప్రజా పాలకులకే ఉంటాయి తప్ప మాటలు చెప్పేవారికి ఉండవు.

నవ : ఆరుగ్యారంటీల అమలు చేయలేదన్న విమర్శలొస్తున్నాయి?

ఎమ్మెల్యే : ఆరుగ్యారంటీలు అమలు చేయలేదని ప్రతిపక్షాలు చెబుతున్నారు. ఆరుగ్యారంటీల ప్రయోజనాలను పొందుతున్న ప్రజలను అడగాలి. ఆరు గ్యారంటీలు అమలు చేశామా లేదా అని వారే చెబుతారు. ముఖ్యంగా అధికారంలోకి రాగానే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. ఇది ప్రతిపక్షాలకు కనిపించడం లేదా.. ఏ బస్సులో ప్రయాణం చేస్తున్న మహిళలను అడిగినా ఈ విషయం చెబుతారు. ఇక రుణమాఫీ రెండు లక్షల వరకు మాఫీ అయ్యింది. కానీ కొన్ని సాంకేతిక కారణాల రిత్యా కొంతమంది రైతుల ఖాతాలో డబ్బులు పడలేదు. త్వరలోనే వారి ఖాతాలో మిగితా డబ్బులు పడితీరుతాయి. రెండు రోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు భరోసా సంక్రాంతిలోగా వేస్తామని చెప్పారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్య బీమా, తదితర పథకాలు అమలు చేస్తున్నాం మీరు గమనిస్తూనే ఉన్నారు కదా ఇక ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదని ప్రతి పక్షాలు ఎలా అంటాయి అది వారి విజ్ఞతకే వదలివేద్దాం.

నవ : మీరిప్పటి వరకు ఈ నియోజకవర్గానికి తెచ్చిన నిధుల మాటేమిటి?

ఎమ్మెల్యే : నేను ఎమ్మెల్యేగా ప్రమాణం స్వీకారం చేసిన తర్వాత ఈ నియోజకవర్గానికి వెయ్యి కోట్లకు పైగానే నిధులు తెచ్చి వివిధ అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నాం. త్వరలోనే నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 3500ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయబోతున్నాం. వీటి కోసం ఒక కోటీ 75 లక్షలను ఖర్చు చెయబోతున్నాం. సీసీ రోడ్ల కోసం ప్రతి గ్రామానికి రూ.10లక్షలు ఇచ్చి గ్రామాభివృద్ధికి సహకరిస్తాం. ఎన్నికలకు ముందు హడావుడిగా కాలనీలు మొత్తం తవ్వి సీసీ రోడ్లు వేస్తామని బీఆర్ఎస్ నాయకులు చెప్పారు. కనీసం ఆ పనులకు అనుమతులు కూడా తీసుకోలేదు. ఇప్పుడా పనులకు 7.50 కోట్లు విడుదల చేసి పనులు పూర్తి చేయిస్తున్నాం. అండర్ డ్రైయిన్ పనులు పూర్తి చేస్తున్నాం. మెడికల్ కళాశాల పరిధిలో ఆస్పత్రికు త్వరలోనే భూమి పూజ చేస్తాం. ముఖ్యంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం 25 ఎకరాలలో 250 కోట్లతో పక్కా భవనాన్ని నిర్మి స్తున్నాం. ప్రతి గ్రామానికి సీసీ రోడ్ల కోసం రూ.10 లక్షలు ఎస్సీ సబ్‌ప్లాన్ కింద, రూ.15 కోట్లు పంచాయితీరాజ్, 75 కోట్లు ఆర్అండ్‌బీ మంజూరు కోసం ప్రతిపా దనలు పంపాం. ఇక సీర్పవాడ, ఆవంచ, నడిగడ్డ దగ్గర చెక్‌డ్యాం నిర్మాణం చేయబోతున్నాం. పాలెం ఇంద్రకల్, పోతారెడ్డిపల్లి దగ్గర సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నాం. ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి పక్కా బవన నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటున్నాం.

నవ : నూడా పేరుతో మీరు ఏలాంటి అభివృద్ధి చేయబోతున్నారు?

ఎమ్మెల్యే : నాగర్‌కర్నూల్ జిల్లా అభివృద్ధి కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూడా ఏర్పాటు చేసింది. ముఖ్యంగా గ్రామాలు సైతం పట్టణీకరణ కాబోతున్నాయి. నాగర్‌కర్నూల్‌లో కొత్త బస్టాండ్ నిర్మాణం జరుగబోతుంది. నాగర్‌కర్నూల్ మాదిరిగానే ఇతర గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యంగా కృషి చేస్తున్నాం.

నవ : మీరు ప్రజలకు ఏలాంటి పిలుపు నివ్వబోతున్నారు?

ఎమ్మెల్యే : ప్రజలే మాకు న్యాయ నిర్ణేతలు వారికే మేము జవాబు దారిగా ఉంటాం. ఇక్కడ జరుగుతున్న పనులు చూసి వారు తీర్పు ఇవ్వాలి. ప్రచారం చూసి కాదు పనులు చూసి తీర్పు చేప్పే ఏకైక న్యాయ నిర్ణేతలు ప్రజలే వారి ఆశిస్సులు మాపే ఎల్ల కాలం ఉంటాయిని ఆశిస్తున్నాను.

వేధింపులకు గురైతే..
షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి

- షీ టీం పోలీసులు



నవతెలంగాణ - నారాయణపేట

మహిళలు, ఆడపిల్లలు వేధింపులకు గురైతే.. షీ టీమ్ పోలీసులకు సమాచారం అందించాలని షీ టీం పోలీసులు కోరారు. ఎస్పీ యోగేష్ గౌతం ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని వైదిక పాఠశాలలో షీ టీం పోలీసులు గురువారం మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్ మెయిల్, సోషల్ మీడియా ద్వారా సెల్ ఫోన్ లో బ్యాడ్ కామెంట్స్ తదితర సమస్యలపై విద్యార్థులకు షీ టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాల రాజు మాట్లాడుతూ మహిళలకు, విద్యార్థులకు షీ టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించాలని, లేనిచో షీ టీం నం. 8712670398 కు కాల్ చేసి సమస్యని వివరించాలని, కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. అలాగే ఏహెచ్‌టీయూ మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుందన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఒంటరి మహిళలు వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ పోలీసులు, ఉపాధ్యాయులు, భరోసా సెంటర్ దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన



నవతెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గురువారం నారాయణపేట మండలంలోని కొల్లంపల్లి, పేరపల్ల, కోటకొండ గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు.. డీపీఆర్ఓ ఎంఏ. రషీద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా కారులు 6 గ్యారంటీలు అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామీణ ప్రజలకు పల్లె జాన పదాలతో రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, రూ. 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు ప్రజలకు అందిస్తుందని, రైతన్నల కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొంటుందని, కళాకారులు ఆటపాటల ద్వారా గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, గ్రామ మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రవిశంకర్, కిరణ్, నరసింహ, బాలయ్య, చల్లా లక్ష్మి, అరుణ, రాధా, జ్యోతి, సుగుణ, జహీర్ పాల్గొన్నారు.

మహేష్‌కు సన్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా మహేష్ ఎన్నిక కావటం పట్ల మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కోరం మహేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి ఊట్కూ ర్ టౌన్ అధ్యక్షులు లింగం తో పాటు మక్తల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు. హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కోరం మహేష్ ఎన్నిక కావడం పట్ల మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.మున్ముందు మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ..
షేక్ సర్ఫరాజ్



నవతెలంగాణ - క్రిష్ణా

యువ జన కాంగ్రెస్ మం డల అధ్యక్షునిగా షేక్ సర్ఫరాజ్ భారీ మెజా రిటీతో గెలు పొందారు. గత నెలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో మండలం నుంచి ముగ్గురు పోటీ చేయగా అత్యధికంగా యువకుల ఓట్లు రావడంతో సర్ఫరాజ్ గెలుపొందారు. దీంతో తను గెల్పొందడానికి సహక రించిన యుకులకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి, ప్రజల బాగోగులకు తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. అందరికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎమ్మెల్యే సహాయ సహకారాలతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఒకేషనల్ టూర్ లో భాగంగా రిటైల్ మార్కెటింగ్ ఒకేషనల్ ఉపాధ్యాయులు శిరీష , కవిత పదవ తరగతి విద్యార్థులను ఇండస్ట్రియల్ విజిట్ కు తీసుకెళ్లారు. ఇందులో భాగంగా అయిజ పరిధిలోని సింగిల్ విండో మార్కెట్ ను సందర్శించారు. విద్యార్థులకు బార్కోడు ఆఫర్, బిల్ ట్రైపింగ్, సేల్స్‌పై వివరించారు. ఉపాధ్యాయులు , ప్రధానోపాధ్యాయులు జీ. సురేష్ , ఉపాధ్యాయులు నాగేశ్వర రావు పాల్గొని 10వ తరగతి విద్యార్థులను అయిజ పరిధిలోని లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడింగ్ కంపెనీకి తీసుకువెళ్లి అక్కడ మ్యానుఫ్యాక్చరింగ్‌పై వివరించారు.

అందుబాటులో వరి విత్తనాలు

నవ తెలంగాణ - ఊట్కూ ర్

వరి విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ శాఖ ఈవో గణేష్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగ్రో రైతు సేవ కేంద్రం, ఊట్కూర్ లో పంపిణీ కి సిద్ధంగా 300 బస్తాలు ఆర్ఎన్ఆర్.15048 విత్తనాలు ఉన్నాయి,15 కేజీబస్తా ధర రూ.700లు, అలాగే సన్న రకం వరి విత్తనాలు. కేఎన్ఎమ్-1638, 60 బస్తాలు ,ధర 25 కేజీ లు రూ.1005లు, అలాగే ఎంటి యు-1010 వరి విత్తనాలు 60 బస్తాలు 25 కేజీలు రూ. 995లు అని, కావలసిన రైతులు ఆగ్రో రైతు సేవ కేంద్రం, ఊట్కూర్ కు వెళ్లి విత్తనాలు తీసుకోవాల్సిందిగా రైతులకు విజ్ఞప్తి చేశారు.

నేడు వరి కొనుగోళ్లు నిలిపివేత

- ఏఎంసీ చైర్మన్



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట వ్యయసాయ మార్కెట్ లో గురువారం కురిసిన అకాల వర్షాల కారణంగా శుక్రవారం వరి కొనుగోళ నిలిపివేస్తున్నట్లు ఏఎంసీ చైర్మన్ రాంపురం శివారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం టెండర్లు జరిపిన వరిని శుక్రవారం తూకాలు వేస్తారని, వరి అమ్మకాలకు ఎవ్వరూ రావొద్దని సూచించారు. కందుల కొనుగోళ్ల మాత్రం యధావిధిగా కొనసాగుతాయని పేర్కొన్నారు. పేట వ్యవసాయ మార్కెట్ లో గురువారం దాదాపు 2 వేల బస్తాల ధాన్యం తడిసినట్టు అంచనా వేశారు. గురువారం కురిసిన వర్షంలో తడిసిన వరి ధాన్యాన్ని ఏఎంసీ చైర్మన్ తో పాటు డైరెక్టర్ శరనప్ప, సెక్రటరీ భారతి, సూపర్‌వైజర్ లక్ష్మణ్, షాప్ యజమానులు, మార్కెట్ సిబ్బంది, రైతులు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - నారాయణపేట

సర్కారు రైతు పండగలు, ప్రజా పాలన ఉత్సవాల్లో సంబరాలు చేసుకుంటున్నారని, కానీ రైతులు బ్యాంకులలో అప్పు మాఫీ కాక బ్యాంకుల చుట్టు, వ్యవసాయ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామ రెడ్డి అన్నారు. సర్కారు మాత్రం అంద రికీ మాఫీ చేసినామని రైతు పండుగలు, ప్రజా పాలన ఉత్సవాల్లో ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి విమర్శించారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వ ర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆయన మాట్లాడుతూ రూ.40 వేల కోట్లు రైతు రుణమాఫీకి అవసరం ఉండగా అనేక షరతులు, నిబంధనలతో రైతు రుణమాఫీ పొందకుండా కేవలం రూ.20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. సగం మందికి మాత్రమే మాఫీ అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేసి రైతును రుణ విముక్తి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మేరకు రైతు భరోసా రూ.15 వేలు రైతుల ఖాతాలో జమజేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ చేసేవరకు సీపీఐ(ఎం) పార్టీ పోరా డుతుందని హెచ్చరించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్ రామ్ మాట్లాడుతూ రైతే రాజుని చేస్తామని అధికారం చేపట్టిన తర్వాత రైతు సమస్యను పట్టించు కోవడంలేదని విమర్శించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి అజయ్‌కుమార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మహేష్ కు మార్, గౌడ్ ,దస్తప్ప, కాశప్ప, మహేష్, బాల రాజ్ గౌడ్, సుదర్శన్ వెంకటేష్ తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు.



మక్తల్‌లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

- అంబేద్కర్ యువజన సంఘం మక్తల్



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ నియోజక వర్గం పరిధిలో ఉన్న డయాలసిస్ బాధితుల అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మక్తల్‌లో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి వినతి పత్రం అందించారు. అంబేద్కర్ యు వజన సం ఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం పరిధిలో ఉన్న 70 మందికి పైగా డయాలసిస్ బాధితులు డయాలసిస్ చేసుకో వడానికి నారాయణపేట, మహ బూబ్‌నగర్ వంటి పట్ట ణాలకు వెళ్తున్నారని, బాధి తులు తిరిగి వారి ఇళ్లకు చేరుకోవడానికి ప్రయా ణాలు చేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వారి శరీరం, ఆరోగ్యం మరింత క్షీణి స్తుందని , ఒక్కొ క్కసారి ఉన్నట్టుండి బస్సులల్లో, నడుస్తున్నప్పుడు కింద పడిపోవడం జరుగుతుందని తెలిపారు. ఇలా వారానికి రెండు, మూడుసార్లు వెళ్లాల్సిన పరిస్థితి, వారికి తోడుగా కుటుంబ సభ్యులు కూడా వెళ్లవలసిన దుస్థితి మూలంగా కుటుంబాలు జీవనం కొనసాగించడం కష్టతరమవుతున్నదని వాపో యారు. దీంతో వారు తీవ్ర మానసిక వేదనకు, బాధ కు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 30 మం ది లోపు పేషెంట్లు , వాటి మధ్య దూరం 30 కిలో మీటర్ల లోపే ఉన్న కల్వకుర్తి,నాగర్ కర్నూల్, వనపర్తి, అలంపూర్,జడ్చర్ల , మహబూబ్‌నగర్ తది తర పట్టణాలలో ప్రభుత్వం డయాలసిస్ సెం టర్లను ఏర్పాటు చేసిందని ఇలాంటి పరిస్థితుల్లో మన మక్తల్ లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కాక పోవడం బాధాకరమైన విషయమన్నారు. గత పాల కుల నిర్లక్ష్యంతో మక్తల్ ప్రాంత డయాలసిస్ బాధి తులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇప్పుడు కూడా అదే పరిస్థితి కొనసాగుతుండటం సరికాదని , వెం టనే మక్తల్‌లో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేసి డయాలసిస్ బాధితుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ డయాలసిస్ సెంటర్ ఏర్పాటయ్యేలా అన్ని విధాల ప్రయత్నం చేస్తానని అంబేద్కర్ యువజన సంఘం మక్తల్, డయాలసిస్ బాధితులకు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ ,ఉపాధ్యక్షులు వెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలక సభ్యులు శ్రీహరి, తేజ వర్ధన్, రమేష్, సురేష్, డయాలసిస్ బాధిత కుటుంబ సభ్యులు మల్లేష్ , టేకులపల్లి అంజనేయులు , మహేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి : పిడమర్తి రవి



నవతెలంగాణ - మక్తల్

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లు 20 శాతానికి పెంచాలని వాటిని ఏబీసీడీలుగా పంచాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ , మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డా॥పిడమర్తి రవి అన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా బుధవారం నారా యణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ కూడలి వద్ద ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆ ప్రభుత్వం 20 శాతానికి ఎస్సీ రిజర్వేషన్లు పెంచిందని, కర్నాటక ప్రభుత్వం 17శాతం రిజర్వేషన్ పెంచాలని అన్నారు. రిజర్వేషన్ పెంచితే రాష్ట్రంలో ఉన్న మాల మాదిగల మధ్య విభేదాలు తగ్గుతాయని, తద్వారా మా దిగల మాల దామాషా ప్రకారం రిజర్వేషన్లు వస్తాయని అన్నారు. భారతదేశంలోని వ్యతిరేకమైన బీజేపీ మనువాద ప్రభుత్వం ఈ వీ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లలో రెండు శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు 10శాతం రిజర్వేషన్ కల్పించడం సాధ్యమైనప్పుడు జనాభాలో అత్యధికంగా ఉన్న దళితుల జనాభా దామాషాకు అనుగుణంగా భారతదేశ వ్యాప్తంగా 20 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించిన ప్రకటనకు అనుగుణంగా మాదిగలకు 14 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు జనాభాకు అనుకూలంగా రిజర్వేషన్ ఫలాలు అందుతాయని అన్నారు. మంత్రివర్గ విస్తరణతో వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం అంతమవుతుందని , అది కేవలం కొందరు మంత్రి పదవి కోసం చేస్తున్న కృత్రిమ ఉద్యమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షులు బుర్ర సురేష్, మాదిగ జేఏసీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, కౌన్సిలర్ రాములు, గొల్లపల్లి నారాయణ , గడ్డమీది గోపాలకృష్ణ, బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్,మెట్టే యాదన్న ఆంజనేయులు నక్క బాలురాజ్ మహాదేవ్ వెంకటేష్, మందిపాల్ , శంకర్ , మాదిగ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై భౌతిక దాడులను ఖండించండి

- టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప



నవతెలంగాణ - నారాయణపేట

ఉపాధ్యాయులు తమ సొంత పిల్లల కంటే ఎక్కువగా విద్యార్థులకు శ్రద్ధ తీసుకొని తమ క్రమశిక్షణను అల వర్చాలని ప్రయత్నిస్తుంటే దాన్ని సాకుగ తీసుకొని ఉపాధ్యాయులపై విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధీకులు ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకొని భౌతిక దాడులకు దిగడం సరైనది కాదని, ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని విద్యార్థుల విపరీత ప్రవర్తన కు కారణాలను అన్వేషించి తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టీపీటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా బాదేపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని మందలించాడనే నిపంతో వ్యాయామ ఉపాధ్యాయుడు వడన్న పై సదరు విద్యార్థి తండ్రి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లా రాయచోడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు యాజస్ అహ్మద్ పై విద్యార్థులు బయటి వ్యక్తులు దాడి చేయడాన్ని ఖండించారు. మరణించిన ఉపాధ్యాయుడికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునారావృత్తం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, లేనిచో విద్యార్థులను చక్కదిద్దే చొరవకు ఉపాధ్యాయులు పూనుకోవడానికి జంకే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉపాధ్యాయులకు సమాజానికి మధ్య అంతరాలు ఏర్పడడానికి ప్రభుత్వ విధానాలే కారణమని బహిరంగంగా ప్రభుత్వ పెద్దలు ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకొని మాట్లాడడమే ఇలాంటి ఘటనలకు కారణమవుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని అన్నారు. ముందుగా మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు వెంకటప్ప, దత్తాత్రి, కనకప్ప, కృష్ణ, సంతోష్, బాలరాజ్, కే.బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీఓ

నవతెలంగాణ - క్రిష్ణా

రాష్ట్రంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం సీఎం కప్ 2024 ను గ్రామా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించనుందని మండల ఎంపీడీవో జానయ్య తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలను 7 నుంచి జనవరి 2వ తారీఖు వరకు ఆయా తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఆట పోటీలకు ఆసక్తిగల యువకులు ప్రభుత్వ వెబ్ సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇట్టి పోటీలకు గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి చైర్మన్ గా మండల స్థాయిలో మండలం ప్రత్యేక అధికారి చైర్మన్ గా ఉండి క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించిన అభ్యర్థులకు బంగారం, వెండి పథకంతో పాటు నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు. ఈ పోటీలను మండలంలోని ఆయా గ్రామాలకు యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.



దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అతిథి అధ్యాపకుల కోసం అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సునీత గురువారం ప్రకటనలో తెలిపారు. నారాయణపేట కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల లో ఫిజిక్స్, మాథ్స్, ఇంగ్లీష బోధించేందుకు బీఈడీ, సంబంధిత సబ్జెక్టులో పీజీ, జిల్లా స్థానికత కలిగివున్న మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు డిసెంబర్ నుంచి మార్చ్ వరకు అతిథి అధ్యాపకులు గా బోధించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. డిసెంబర్ 6 నుంచి 9వ తేదీ వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులను కస్తూర్బా గాంధీ కళాశాలలో దరఖాస్తులను అందించాలని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 9441280032 కు సంప్రదించాలని కోరారు.

నవతెలంగాణ క్రిష్ణా

నారాయణ పేట జిల్లా క్రిష్ణా మండల హిందూపూర్ గ్రామ శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో తెలుగు, బాటనీ, పిఈటి బోధించేందుకు అతిథి మహిళా అధ్యాపకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కస్తూర్బా గాంధీ కళాశాల ప్రత్యేక అధికారిణి షాలిని తెలిపారు. కళాశాలలో తెలుగు బోధించేందుకు డిగ్రీ బీఎడ్, బోటనీ బోధించేందుకు పీజీ బీఎడ్, పిఈటి పోస్ట్ కొరకు బిపిఎడ్ అర్హత ఉండి జిల్లా స్థానికత కలిగి ఉండాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 6 నుంచి 9 వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలో సంబంధిత సర్టిఫికెట్స్,ఆధార్,ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వేతనం నెలకు ఎంపికైన అభ్యర్థులు డిసెంబర్ నుంచి మార్చ్ విద్యాసంవత్సరం వరకు మాత్రమే బోధించాల్సి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకై సెల్ నెంబర్ 7799654421 కు సంప్రదించాలని కోరారు.

నవ తెలంగాణ - ధన్వాడ

ధన్వాడ మండల కేంద్రంలోని కేజీబీవీ ధన్వాడ లో అతిథి అధ్యాపకుల కొరకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ గంగమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల ధన్వాడ లో బోటనీ, తెలుగు బోధించేందుకు బీఈడీ, సంబంధిత సబ్జెక్టులో పీజీ, జిల్లా స్థానికత కలిగిన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు డిసెంబర్ నుంచి మార్చ్ వరకు అతిథి ఆధ్యాపకులుగా బోధించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 6 డిసెంబర్ 2024 నుంచి 9 డిసెంబర్ 2024వ తేదీ వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను కస్తూర్బా గాంధీ కళాశాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 8074970116ను సంప్రదించాలని కోరారు.

ఎర్రమట్టి తరలిస్తున్న టిప్పర్లు, జేసీబీ పట్టివేత

- ఒనర్లపై కేసు నమోదు : ఎస్ఐ



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మండల పరిధి సింగారం గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న ఎర్ర మట్టితో నిండి ఉన్న ఒక టిప్పరు, ఆరు కాలి టిప్పర్లు, ఒక జేసీబీ ని ఆర్ఐ ప్రతాప్ రెడ్డి సింగారం శివారులో పట్టుకొని పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. టిప్పర్ల యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు



నవతెలంగాణ - మల్దకల్

మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా గ్రామంలో నీటి ట్యాంక్ దగ్గర శుభ్రత్త చేసి ముగ్గులు వేసి అలంకారించారు.ఈ కార్యక్రమంలో: మాజీ సర్పంచ్ చిన్న అంజనేయులు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి బంద్రోతు లవన్న, హరిజన్ లవన్న ఈరన్న, నడిగడ్డ హక్కుల పోరాట సమితి సభ్యుడు రామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ రేణుక, తదితరులు ఉన్నారు.



ఆందోళనలను జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ ఆసుపత్రులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ పిలుపు ఇచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సీపీఐ (ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధరూర్ గద్వాల మండలాలలోని ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యలపై మూడు రోజుల పాటు అధ్యయనం చేశామని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రులకు సొంత భవనాలు లేకపోవడం, రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్య సిబ్బంది లేకపోవడం, తీవ్రమైన మందుల కొరత, కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వంటి ప్రధాన సమస్యలు తమ దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించాలని శుక్ర, శనివారాలలో ధరూర్ గద్వాల మండల కేంద్రాలలోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళన నిర్వహించి తహసీల్దార్‌లకు వినతిపత్రాలు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం చలో కలెక్టరేట్ కార్యాలయం కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఆందోళన కార్యక్రమాలలో ప్రజలు పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు వెంకటేశ్వర్లు, పరశురాం, ఎస్ఎఫ్ఐ నాయకులు శివకుమార్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-గట్టు



మండలంలోని బల్గెరకు చెందిన మల్లమ్మ, లక్ష్మన్నకు చికిత్స నిమిత్తం సీఎం సహాయం నిధి కింద మంజూరైన రూ.60,000 వేల చెక్కును గద్వాల ఎమ్మెల్యే బం డ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జి వేణుగోపాల, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ నర హరి గౌడ్, నాయ కులు రామకృష్ణ నాయుడు, వంట భాస్కర్, కొత్త గణేష్, ప్రవీణ్ , రామచందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో గట్టు విద్యార్థినీ ప్రతిభ

నవ తెలంగాణ - గట్టు



ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్టు విద్యార్థిని కే. స్పందన జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలి చారు. దీంతో జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థినీకి మెమెంటో ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, గట్టు ఉన్నత పాఠశాల జీహెచ్ ఎం నల్లారెడ్డి , ఉపాధ్యాయులు పరశురాం తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ - గట్టు

మండలం ఆరగిద్ద గ్రామానికి చెందిన నర్సింలు అలియాస్ బద్రి గుడిసె గురువారం ఉదయం తెల్లవారు జామున 4. 45 గంటల ప్రాంతంలో ప్రమాదవ శాత్తు పూర్తిగా దగ్ధమైంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..నరసింహులు నిన్నటి దినాన వలస నిమిత్తం కొడంగల్‌కు పోయా రు. ఇతరులకు వడ్డీ పైసలు కట్టమని రూ. 20వేల గుడిసెలో, సైకిలు ఫ్యాన్, టీవీ, రెండు క్వింటాల బియ్యం , 250 ఫీట్ల బోర్ పైపు నల్లది 40 బండలు పగిలిపోయాయి. వంట సామాగ్రి బట్టలు పూర్తిగా కాలిపోయాయి. దాదాపు రూ.2,50లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి ఆదుకోవాలని కేవీ పీఎస్ నాయకులు కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశా రు. ఈ కార్య క్రమంలో కేవీపీఎస్ జిల్లా సెక్రెటరీ కర్రెప్ప, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.అంజనేయులు, రవి , నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం..

మండలంలోని మాచర్ల గ్రామంలో రామలింగేశ్వర ఆలయం, లక్ష్మీ నరసింహ ఆలయంలో గురువారం శివ స్వాముల ఆధ్వర్యంలో 41 రోజు తో పాటు ఇరవై ఒక రోజు మాలలు వేసి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వరకు అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి గురువారం అన్నదానం నిర్వహించారు. దాతలు బతలయ్య నరేష్ బ్రదర్, లంబోదర బ్యాచ్ గ్రామస్తుల సహకారంతో అన్నదానం చేశారు.

గద్వాల అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్‌కు సన్మానం



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఓపెన్ కేటగిరిలో 2,289 ఓట్లతో గద్వాల అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన మాచర్ల లక్ష్మణ్‌కు గ్రామ స్తులు హార్థిక శుభాకాంక్షలు తెలిపి శాలువా, పూలమాలలతో ఘన ంగా సత్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశం నాకు వచ్చిన ందుకు చాలా సంతోషంగా ఉందని, ఆన్‌లైన్ ద్వారా ఓటు వేసిన ప్రతి ఒక్క రికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

చేనేత వస్త్రకళలో.. గట్టు విద్యార్థినీ ప్రతిభ

నవ తెలంగాణ - గట్టు



మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న ఎంపీహెచ్ డబ్ల్యూ విద్యార్థినీ మేఘమాల మొదటి బహుమతి కైవసం చేసుకుంది. దీంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టు ప్రిన్సిపాల్ ఎం .హృదయ రాజు ఆదేశాల మేరకు.. గద్వాల జిల్లా పరిధిలో జరిగే చేనేత వస్త్ర ప్రదర్శన ప్రజాపాలన - ప్రజా విజోత్సవాల్లో భాగంగా నిర్వహించిన నిర్వహించిన చేనేత వస్త్రకళ ప్రదర్శనలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో మొదటి బహుమతి సాధించిన విద్యార్థినీని కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

అంబేద్కర్‌కు నివాళులర్పిద్దాం

- దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాషాపొగు జాన్

నవతెలంగాణ - ధరూర్

డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గురువారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిద్దామని దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ప్రతి ఏటా డిసెంబర్ 6న మహా పరినీర్వాన్ దివాసస్ ని పురస్కరించుకొని మన దేశానికి చేసిన ఆదర్శప్రాయమైన సేవను స్మరించు కుంటూ నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ప్రతి దళిత జర్నలిస్టు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించాలని కోరారు.

బండలాగుడు పోటీలు నిర్వహిస్తే చర్యలు

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలో తిమ్మప్ప జాతర సందర్భంగా బండలాగుడు పోటీలను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుం దని పోలీస్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బండలాగుడు పోటీలు నిషేధితమని, అట్టి కార్యక్రమాలు చేసినవారిపై చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

వివాహ వేడుకల్లో.. గొంగళ్ల రంజిత్‌కుమార్

నవతెలంగాణ - ధరూర్



వనపర్తి జిల్లా ఆత్మకూరు గ్రామంలో సింగంపేట వారి ఆహ్వానం మేరకు సాహితీ వెడ్స్ భాస్కర్ వివాహ వేడుకల్లో.. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూ వరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, నాయకులు మల్దకల్, ధరూరు మండల అధ్యక్షులు విష్ణు,నెట్టెంపాడు గోవిందు,ప్రేమ్ రాజ్, దొడ్డన్న, భూపతి నాయుడు, నాయకులు ఏసు,రమేష్, బేరం శివన్న, బొంబాయి రా ముడు, డాక్టర్ శివన్న, గోపి, దయ్యం మాబన్న, ఉలిగప్ప, వీరేశ్ పాల్గొన్నారు.

అరెస్ట్ అప్రజాస్వామికం



- మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడి బస్వరాజు

నవతెలంగాణ - గట్టు

మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే కౌషిక్‌రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం అని ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి అంగడి బసవ రాజు అన్నారు. బుధవారం ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని పరామర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం ఎవరికి శాశ్వతం కాదని, ఎమ్మెల్యే ఫోన్ టాపింగ్ చేయ డం దురదృష్టకరం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టాలని, ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టించి అక్రమ అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు.అక్రమ అరెస్టులకు బెదిరింపులకు బీఆర్ఎస్ భయ పడమని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేరేవరకు మేము అడుగుతూనే ఉంటామని, అరెస్టు చేసిన తమ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అరెస్టు చేసిన తమ నాయకుల కోసం పోరాటం చేస్తారన్నారు. హామీలు అమలు చేయించే క్రమంలో జైలుకి అయినా పోవడానికి సిద్ధం అన్నారు. తక్ష ణమే అరెస్టు చేసిన తమ నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

చేనేత వస్త్రాలు ధరించి ప్రోత్సహించండి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు, చేనేత వస్త్రాలు ధరించి, మాటల కన్నా చేతల ద్వారా మార్పును చూపించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. గురువారం ఐ.డీ.ఓ.సీ సమావేశం హాల్‌లో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలలో భాగంగా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత సంబురాలకి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా డిసెంబరు 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా ప్రతి రోజు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగం రెండవ స్థానం ఆక్రమించిందని, గద్వాల చేనేత చీరలు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఖ్యాతి పొందాయని, భౌగోళిక గుర్తింపు (జీఐ ట్యాగ్)కూడా సాధించాయని తెలిపారు. చేనేత రంగ కార్మికులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కొత్త పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఇందులో థ్రిఫ్ట్ ఫండ్, పావలవడ్డీ పథకాల కింద రుణాలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో చనిపోయిన 10 మంది నేత కార్మి కుల కుటుంబాలకు చేయూత అందించేందుకు చేనేత భీమ పథకం క్రింద రూ.5 లక్షల చొప్పున ఆర్థికసాయం అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగాభివృద్ధికి విశేష కృషి చేస్తుందన్నారు. చేనేత రంగం భారత స్వాతంత్ర్య పోరాటంలో కూడా కీలక పాత్ర పోషించిందని, ఖాదీ ఉద్యమాన్ని ప్రస్తావించారు. వ్యవసాయ రంగం తరువాత చేనేత రంగం దేశంలో రెండో అతిపెద్ద ఉపాధి మార్గమని అన్నారు. చేనేత వృత్తిలోని నైపుణ్యాన్ని యువత తెలుసుకొని నేర్చుకోవాలని, ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించి, అవగాహన పెంచితే చేనేత రంగాన్ని కాపాడిన వారమవుతామని పేర్కొన్నారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన గద్వాల చీరల స్టాళ్లను ప్రారంభించి, వాటి ప్రత్యేక డిజైన్లను చూసి స్థానిక చేనేత ఉత్పత్తుల్ని అభినందించారు.అనంతరం చేనేత వృత్తిలో నైపుణ్యం పొందిన చేనేత కార్మికులను, ఫ్యాషన్ షోలోపాల్గొన్న విద్యార్థినులను, వివిధ పాఠశాలలు కళా శాలల్లో వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లతో ఘనంగా సన్మాని ంచారు. చేనేత కార్మికులకు రూ.6.05 లక్షల పావలవడ్డీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్ట ర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ రావు, చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య, ఉప సంచా లకులు నాగలత, సహాయ సంచాలకులు భిక్షపతి, జెడ్పీ సీఈఓ కాంతమ్మ, జిల్లా అధికారులు, చేనేత కార్మికులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పదిలో ఫలితాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలి..

పదవ తరగతి ఫలితాల మెరుగుదల, ఆహార నాణ్యత పర్యవేక్షణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐ.డీ.ఓ.సీ సమావేశం హాల్‌లో పదవ తరగతి పరీక్షలు, ఫుడ్ పాయిజన్ పై విద్యా శాఖ అధికారులు, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఫలితాలను, హాజరు పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులు విద్యార్థులపై శ్రద్ధ వహించి, వారి ఫలితాలను మెరుగుపర్చేందుకు కృషి చేయాలని ఆదేశించారు. గతంలో పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో రెండో చివరగా నిలిచిన పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని, ఈ సారి నిర్వహించే పదవ తరగతి ఫలితాల పురోగతిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఉపాధ్యాయులు, విద్యా సంస్థలు, సంబందిత అధికారులు కృషి చేయాలన్నారు. విద్యార్థులలో శ్రద్ధ, నేర్చుకునే తపన, పాఠాలు అర్థం అయ్యే విధంగా బోధించాలని, హాజరు శాతం పెంచడంలో అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రతి మండలంలో విద్యార్థుల క్రమశిక్షణ, హాజరు పెంచడం, డ్రాప్-అవుట్లను నివారించడం, మంచి అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ఉపాధ్యాయులు సమయానికి తరగతులకు రాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రాపౌట్లు ఉన్న విద్యార్థుల జాబితాను తయారుచేసి వారికి కౌన్సెలింగ్ ద్వారా పాఠశాలకు తిరిగి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులపై విద్యా సాధన కోసం క్రమశిక్షణ, ఆరోగ్యం,సమయపాలనపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లా లోని వసతి గృహాలలో ఫుడ్ పాయిజన్ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అందుకు ఎం.పీ.డీ.ఓ, తహసీల్దార్లు వారి పరిధిలోని పాఠశాల హాస్టళ్లను పరిశీలిస్తూ ఆహార నాణ్యతను తనిఖీ చేయాలని, తర్వాత గూగుల్ ఫారం ద్వారా అప్డేట్ చేయాలని ఆదేశించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూచించిన ఫుడ్ సూపర్వైజర్ ఒకరు, మెస్ కమిటీ ఉంటుందని తెలిపారు. మెనూ సరైన విధంగా పాటించాలని అన్నారు.

భోజనాలకు ముందు విద్యార్థులు తమ చేతులను శుభ్రంగా కడుక్కో వాలన్నారు. పాఠశాలలు, హాస్టళ్లలో ఇతరులకు ప్రవేశాన్ని నిషేధించాలని ఆదేశించారు.బాలికల పాఠశాలలు, హాస్ట ళ్లలో ఎవరూ అనధికారికంగా ప్రవేశించకుండా ఖచ్చి తంగా పర్యవేక్షించాలన్నారు. అనంతరం సీఎం కప్-2024 క్రీడల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించి, షెడ్యూల్ ప్రకా రం జిల్లాలో పాటల పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జెడ్పీ సీఈఓ కాంతమ్మ జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘనీ, డీ.పీ.ఓ శ్యామ్ సుందర్, అన్ని మండ లాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, స్పెషల్ ఆఫీసర్స్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ప్రిన్సిపాళ్లు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలోకి పోకుండా గేట్లకు తాళం వేయడం దుర్మార్గం

- బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ నాయకులు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన బీఆర్ఎస్ , బీఆర్ఎస్వీ నాయకులను గేట్ల వద్ద నిల్చోబెట్టి తాళం వేయడం దుర్మార్గమని జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్వీ, గురుకుల బాట ఇంచార్జి కురువ పల్లయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు అన్నారు. గురువారం గద్వాల నియోజకవర్గంలోని మార్లబీడు గ్రామంవద్ద ఉన్నకేటీదొడ్డి మహాత్మా జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాల, కాలేజీని విజిట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల బాట ప్రోగ్రాం లో భాగంగా కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు.. గురుకుల పాఠశాలలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యా వ్యవస్థ పై చిత్తశుద్ధి ఉంటే మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికే గురుకుల పాఠశాల గేట్‌లకు తాళాలు వేయడం సిగ్గుచేటన్నారు.గురుకుల పాఠశాలలను సందర్శించి మౌలిక సదుపాయాల గురించి తెలుసుకోవడానికి వెళితే అక్కడ టీచర్స్ , ప్రిన్సిపాల్ మీకు పర్మిషన్ ఉంటేనే లోపలికి రండి లేకపోతే లోపలికి రావడానికి వీల్లేదని గేటుకు తాళం వేశారన్నారు. రాష్ట్రంలోని గురుకుల పాఠశాల లు , వసతి గృహాలలో, కేజీబీవీలో, మిడ్ డే మీల్స్ పథకం లో ఆహారం, వాటర్ కల్తీ అయి విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో హాస్పిటల్ పాలవుతుంటే సీఎం



నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తూ, ఢిల్లీకి మూటలు మోయాడానికి ఉన్న ఆసక్తి విద్యార్థుల చదువుపై ఆసక్తి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు మాజ్, మాధవ్, తిరుమలేష్, పరమేష్, కామేష్, అంజి, రాముడు, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా..
చిట్టెం పురుషోత్తంరెడ్డి



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని ర్యాలంపాడు గ్రామానికి చెందిన చిట్టెం పురుషోత్తం రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. విద్యార్థి ఉద్యమాలలో, తెలంగాణ ఉద్యమంలో, గద్వాల జిల్లా సాధనోద్యమంలో క్రియాశీలంగా పని చేసి గురువారం జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో గద్వాల జిల్లా ఉపా ధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. పురుషోత్తం రెడ్డి ఎన్నిక పట్ల గద్వాల నియోజక వర్గం లోని అన్ని మండలాల యూత్ అధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియచేస్తూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించిన జిల్లా యువతకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కోసం తనవంతు కృషి చేసినట్లు తెలిపారు.

మండల సమస్యలను పరిష్కరించాలి

- మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్

నవతెలంగాణ - గట్టు

మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ కోరారు. గురువారం కలెక్టర్ బీఎం సంతోష్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా తాగునీటి సమస్య అయినా బలిగేరా ఓహెచ్ బీఆర్ నుంచి సరఫరా కావలసిన తాగునీరు మల్లంపల్లి , కొత్తపల్లి , చాగ దోన, మిట్టదొడ్డి , ముచ్చోనిపల్లి , తుమ్మలపల్లి , అంతంపల్లి , చిన్నోనిపల్లి ఆర్అండ్ఆర్ సెంటర్ అయిజ మండలంలోని ఈడుగోనిపల్లి సంకాపురం చమన్ ఖాన్ దొడ్డి ఇందువాసి బోయిలగూడెం లింగా పురం గ్రామాలకు సరిపడా తాగునీరు సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నోనిపల్లి ఆర్ అండ్ఆర్ సెంటర్‌కు అసలు వాటరే ఎక్కడం లేదని ఈ సమస్యను పలుమార్లు తాగునీటి సరఫరా అధికారుల దృష్టికి , అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తాగునీటి కొరత తీరుస్తామని చెప్పడమే తప్పా తీరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో తాగునీటిని సరఫరా చేసేవిధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. మధ్యలో నిలిచి పోయిన పాఠశాల భవన నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. ట్రాన్స్ ఫార్మర్లు లేక ఆనాఫ్ సిస్టం ఏర్పాటు చేయడం, కొన్ని లైన్లకు వైరు గుంజవంటి సమస్యలు మిగిలి ఉన్నాయని వాటిని పూర్తి చేయాలని అన్నారు. గ్రామానికి కొత్తగా రెండు రోడ్లు మంజూరయ్యాయి. ఆర్అండ్ఆర్ సెంటర్ నుంచి రెండు గుట్టల మధ్య వరకు బీటీ రోడ్డు అనుసంధానం చేస్తూ సీసీరోడ్డు మంజూ రైందని, ఆర్అండ్ఆర్ సెంటర్‌నుంచి భుం పురం



అయిజ మండలం వరకు బీటీ రోడ్డు మంజూ రైనట్లు తెలిపారు. ఈ రెండు రోడ్లు టెండర్లు దశలో ఉన్నాయని, టెండర్లు పిలిచి రోడ్డు పనులను ప్రారం భించాలని కోరారు.గ్రామానికి గ్రామ పంచా యతీ బిల్డింగ్‌కు రీ టెండర్ పిలిచి పనులు ప్రారంభి ంచా లని కోరారు. పై సమస్యలన్నీ పరిష్క రిం చాలని కోరారు.

మాతృ,శిశు మరణాలను నియంత్రించాలి

- డీఎంహెచ్ఓ ఎస్ కె. సిద్ధప్ప



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మాతృ, శిశు మరణాలు జరగకుండా చూడాలని డీఎంహెచ్వో ఎస్ కే సిద్ధప్ప అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్. ఎస్కే .సిద్ధప్ప అధ్యక్షతన ఆరోగ్య కార్యక్రమాలపై రిపోర్టింగ్ సూపర్వైజర్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ గద్వాల జిల్లాలో శిశు, మాతృ మరణాలు జరగకుండా ఉండాలంటే వైద్య సిబ్బంది గర్భిణులు, బాలింతలు, శిశువులకు అన్ని రకాల వైద్య సేవలు విధిగా అందించాలని ఆదేశించారు. పుట్టిన శిశువు కు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని , ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం ఇస్తూ తల్లిపాలు రెండు సంవత్సరాల వరకు తాగించాలని , పిల్లలను చలికాలంలో వెచ్చగా ఉన్ని వస్త్రంతో కప్పి ఉంచాలన్నారు. ఐదు సంవత్సరాల వరకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని, బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రిజ్వానా తస్వీర్ మాట్లాడుతూ ఆరోగ్య , ఆశా కార్యకర్తలు గృహ సందర్శన లో శిశువులు ఎవరైనా డయేరియా, నిమోనియా (తీవ్రమైన దగ్గు, వేగంగా శ్వాస తీసుకోవడం, పక్కటెముకలు ఎగరవేయడం, జ్వరం ఎక్కువగా ఉండటం) వ్యాధితో బాధపడుతూ ఉంటే అటువంటి శిశువులను సాధ్యమైనంత తొందరగా జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్. ప్రసూనరాణి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, తల్లిపాలు, అనుబంధ ఆహారం, చేతుల పరిశుభ్రత, తల్లితండ్రుల పోషణ, ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రలు, ఐ. ఎఫ్ .ఏ. సిరప్, వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతపై గర్భిణులకు, బాలింతలకు అవగాహన కలిగించాలన్నారు. రిపోర్టింగ్ సూపర్‌వైజర్లు రిపోర్టింగ్ ఫార్మేట్లను తప్పనిసరిగా నెలవారి సమీక్ష సమావేశంలో అందజేయాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లు న్యుమోనియా వ్యాధికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు , డాక్టర్ ప్రసూనరాణి, డాక్టర్ రాజు, డాక్టర్ తస్వీర్ రిజ్వాన, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కే. మధు సూదన్ రెడ్డి, నరేంద్రబాబు, వరలక్ష్మి, తిరుమలరెడ్డి, శ్యాంసుందర్ రామా ంజనేయులు, వివిద ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిపోర్టింగ్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక క్లినిక్ విభాగం ప్రారంభం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో వికలాంగుల వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు.. ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌ను జిల్లా సంక్షేమ అధికారి సునంద, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం టెండెంట్ వినోద్ గురువారం ప్రారం భించారు. జిల్లాలోని ట్రాన్స్ జెండర్ వ్యక్తుల కౌన్సె లింగ్, మానసిక ఆరోగ్యకరమైన సమస్యలు, వైద్యం అందించడానికి ప్రత్యేకమైన క్లినికల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అనారోగ్య సమస్యలు, లింగ ఆధారిత సేవలు, లైంగిక సంక్రమించే వ్యాధు లకు చికిత్స, సామాజిక సేవ ఇతర క్లినికులు ల్యాబ్ సేవను అందుబాటులోకి రావడం జరుగు తుందని తెలిపారు. క్లినిక్ ప్రతి గురువారం



ఉద యం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు పనిచే స్తుందని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ నాగేశ్వ రరావు, సీడీపీఓ వేంకటేశ్వరి, డీసీపీఓ నరసింహ, ప్రభుత్వ వైద్య ఆసుపత్రి ప్రిన్సిపాల్ , డాక్టర్స్, మాత, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్త బంద్‌ను జయప్రదం చేయండి

- ఎం.వెంకటేశ్వర్లు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 7న జరిగే ఒకరోజు రాష్ట్ర వ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం)జిల్లా అధ్యక్షుడు ఎం. వెంకటేశ్వర్లు డ్రైవర్లకు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ లోని వైఎస్సార్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లతో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత ప్రయాణం వల్ల తమ జీవనోపాధి దెబ్బతిన్నదని అన్నారు, జీవనోపాధి కోల్పోయిన డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు పరచకపోవడం వల్ల కార్మికులకు ఉపాధి లేక తమ కుటుంబాలను పస్తులు



ఉంచవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. డ్రైవర్లపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా సీఐటీయూ, ఏఐటీయూసీ, పీఆర్‌టీయూ తదితర సంఘాల ఆధ్వర్యంలో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిసెంబర్ 7న (శనివారం) బంద్‌కు పిలుపు నిచ్చాయని అన్నారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింపజేయాలని తదితర డిమాండ్లతో నిర్వహించే బంద్‌లో పాల్గొని అనంతరం చలో హైదరాబాద్ కార్యక్రమానికి జిల్లాలోని డ్రైవర్లు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు బంద్‌కు ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు వెంకటేష్, శ్రీనివాస్, మెహబూబ్, రాజు, నారాయణ పాల్గొన్నారు.

విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన

నవతెలంగాణ- మల్దకల్ : మండల కేంద్రంలోని ఆది శిలాక్షేత్రం స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మహాకుంభాభిషేకం, ధ్వజ స్తంభ, విగ్రహ ప్రతిష్టలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా మం త్రాలయం పీఠా ధిపతులు సుబుదేంద్ర తీర్థ స్వామి చేతుల మీదుగా మహా కుంభాభిషేకం ప్రతిష్టలు నిర్వహించారు. సీతారామ లక్ష్మణ ఆంజనేయ భీమా మధ్వా చార్యుల, ధ్వజస్తంభ కలశ ప్రతిష్టలు జరిగాయి. స్వామీజీ మూలరాముల సంస్థానపూజ నిర్వహించి దశవిధ హారతులు సమర్పించారు. ఆలయ వ్యవ స్థాపక వంశీయులు కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అర్చ కులు భీమసేన చారి, రమేషాచారి, మధుసూదనా చారి, రామాచారి సోన్ని, వాసుదేవా చారి, ప్రద్యుమ్న, అజిత్, ప్రదీప్, ప్రసన్న, నరేష్, ప్రాణేష్, రవి ఆధ్వర్యంలో హోమాలు జరిగాయి.కార్యక్రమంలో శేషదాసుల వంశీయులు దీరేం ద్రదాస్, పట్వారి అరవిందరావు, గట్టుతిమ్మప్ప, నందినీ ప్రకా ష్‌రావు, ప్రభా కర్, గడ్డం కృష్ణారెడ్డి, సీతారామరెడ్డి, రామచంద్రారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కొల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా చింతలపల్లి ప్రకాష్ యాదవ్ ఎన్నిక

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కొల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుని గా కొల్లాపూర్ మండలం, ముక్కిడిగుండం గ్రామానికి చెందిన ప్రకాష్ ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ యువ నాయకులు జూపల్లి అరుణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి కొల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా విజయాన్ని అందించిన కొల్లాపూర్ మండల యువ ఓటర్ మహా శయు లకు, కాంగ్రెస్ సీనియర్ నాయ కులకు యూత్ కాంగ్రెస్ నాయ కులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



కొల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా కాటం నారాయణ ఎన్నిక

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్



యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కొల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుని గా కొల్లాపూర్ మండలం, సోమశిల గ్రామా నికి చెందిన నారాయణ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ యువ నాయకులు జూపల్లి అరుణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి కొల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా విజయాన్ని అందించిన కొల్లాపూర్ మండల యువ ఓటర్ మహాశయులకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు యూత్ కాంగ్రెస్ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

జాగురత లేకుంటే మరో సారి మోసపోతం...



నవతెలంగాణ - ఊరుకొండ

ఏబీసీడీ వర్గీకరణ అంతిమదశకు చేరుకుందని.. మాదిగ జాతిలో జాగురత లేకుంటే మరోసారి మోసపోవడం ఖాయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి టైగర్ జంగయ్య మాదిగ, రాష్ట్ర సీనియర్ నేతలు. భీమని వీరస్వామి మాదిగ, మబ్బు సాయిలు మాదిగలు అన్నారు. గురువారం ఊరుకొండ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.మాజీ సర్పంచ్ కొమ్ము రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. సోదరులు మాలలు సుప్రీం కోర్టు తీర్పును అపహస్యం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. దేశంలో సర్వోన్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ చేయాలని చెబితే మలాలు సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయడం భారత రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను అవమాన పరచడమేనని వారు పేర్కొన్నారు. మాన్యశ్రీ మంద కృష్ణమాదిగ దశాబ్దాల సుదీర్ఘ పోరాటం వల్ల సాధించిన వర్గీకరణ ను అమలు చేసేలా రాజకీయ పార్టీల పై వత్తిడి తేవాలని వారు పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ సాధించిన వర్గీకరకు మద్దతుగా కల్వకుర్తిలో త్వరలో జరిగే మాదిగల ఆత్మ గౌరవ సభ ను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమాల్లో రామారావు, నాగేష్, కిరణ్, మల్లేష్, వల్లభ శ్రీను, పురుషోత్తం గాంధీ, రాధాకృష్ణ , పోలే లక్ష్మణ్, తాడెం.చిన్నశ్రీశైలం, బెల్లం సురేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా ?

- కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్

నవతెలంగాణ-ధరూర్

పది సంవత్సరాల బీజేపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని 10 నెలల కాలంలో జరిగినటువంటి అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ లక్ష్మణ్ సవాల్ విసిరారు.గద్వాలలోని బీజేపీ నాయకులు ఎమ్మెల్యే ఎలక్షన్లలో బీఆర్ఎస్ కు సపోర్ట్ చేసి, ఎంపీ ఎలక్షన్లో బీజేపీ కి సపోర్ట్ చేసినటువంటి మీరా.కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి పాలమూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ మాట్లాడారు. మీకు విలువలు ఉన్నాయా. విలువలు ఉంటే ఇలాంటి ఆరోపణలు చేశారని తెలిపారు. మీకు దమ్ముంటే కేంద్రంలోని పది సంవత్సరాల బీజేపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని 10 నెలల కాలంలో జరిగినటువంటి అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ లక్ష్మణ్ సవాల్ విసిరారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి,భాస్కర్ యాదవ్, జయకృష్ణ, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

ప్రతిభ కోసమే టాస్క్‌ను వెలికి తీయడమే లక్ష్యం

- సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి
- పెద్దపల్లిలో స్టాల్స్‌ను పరిశీలన

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి







మనిషిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసి వారికి తగిన ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకునేదే టాస్క్. విద్యార్థి దశనుండి యువత దాక వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు టాస్క్ చేసే ప్రయత్నం తెలంగాణలో దూకుడు పెంచింది. పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ స్టాల్స్‌ను పరిశిల కోసం పోయిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడారు. డిగ్రీ , ఇంటర్‌తో పాటు ఉన్నత చదువులు చదివి ఉమ్మడి జిల్లాలో లక్షలాది మంది ఉపాది లేకుండా ఉన్నారు. ముఖ్యంగా శాస్త్రీయ దృక్పదం లేకుండా కేజీ నుంచి పీజీ వరకూ చదివి ఉపాధి కోసం ఏ ప్రభుత్వ ఉద్యోగం రాదన్నారు. కనీసం ప్రయివేటు కంపెనీ వారు సైతం పనుల్లోకి తీసుకోరు. సాంకేతిక పరిజ్ఞానం ఉంటేనే కంపెనీలు, ఫైనాన్స్,హోటల్స్ వంటి వారు విధుల్లోకి తీసుకోరన్నారు. సరిగ్గా ఇదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ టాస్క్ పేరుతో నూతన ప్రయోగం చేస్తోంది.దీని ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చే బాద్యతను తీసుకుంది. గత పాలకులు ఈ ప్రయత్నం చేయలేదు. పది, ఇంటర్, డిగ్రీ , పీజీ చదివిన తర్వాత ఉపాధి లేక వ్యవ సాయ పనులు చేసుకునేవారు. గతంలో శాస్త్రీయ విద్యా విధానంపై అనేక పార్టీలు తమ అభిప్రాయాలు చెప్పాయి. కానీ వారు అధికారంలోకి వచ్చిన తర్వాత అవేవి పట్టించు కోలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాద్యతలు చేపట్టిన తర్వాత స్కిల్ యూనివర్సిటీని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కడ్తాల్ మండల పరిధిలోని ముచ్చర్లలో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.ఇక్కడ యువత నైపుణ్యం వెలికి తీసే కోర్సులు ప్రవేశపెడుతున్నామన్నారు.ఇప్పటికే తరగతులు మొదలయ్యే విధంగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తున్నారు. ముఖ్యంగా టాస్క్ పేరుతో విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసే పనిలో టాస్క్ పనిచేస్తోంది. యూనివర్సిటీ వరు కోర్సులు ప్రవేశపెడితే టాస్క్ వారు యువతలో దాగిఉన్న నైపుణ్యాని వెలికి తీసేవిదంగా శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించే పని టాస్క్ తీసుకుంటుందని సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అంటున్నారు.

గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా సమన్వయకర్త అతినారు విష్ణు సాగర్
- పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ - తెలకపల్లి



గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా బీఆర్ఎస్వీ జిల్లా సమన్వయకర్త అతినారపు విష్ణు సాగర్ అన్నారు. గురువారం హాస్టల్స్ బాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో మాజీ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆదేశానుసారం మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో గురుకుల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థను గాలికి వదిలేసి విద్యా వ్యవస్థకు ఒక మంత్రిని కూడా లేకుండా చేశారని విమర్శించారు. గురుకుల పాఠశాలకు పక్కా భవనం లేనందున ప్రభుత్వం తక్షణమే పక్కా భవనం ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకులు గాజుల స్వామి, చందు,రామకృష్ణ బీఆర్ఎస్వి నాయకులు శివ శంకర్, విష్ణు,ధర్మరాజు, వినోద్, శ్రీకాంత్, ప్రశాంత్, చైతన్య, అఖిల్ పాల్గొన్నారు.

మార్కెట్ చైర్ పర్సన్‌కు సన్మానం

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన వావిలాల మనీలా సంజీవ్ యాదవ్ ను మా డుగుల జడ్పీటీసీ సభ్యుడు రవి గురువారం ఘనంగా సన్మానించారు. కల్వకుర్తి పట్టణంలోని ఆయన స్వగృహంలో కలిసి చైర్ పర్సన్ తో పాటు సంజీవ్ యాదవ్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీలో స్థానం దక్కడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

ఆటల పోటీలు ప్రారంభం..



వెల్దండ :పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం విద్యార్థు లకు ఆటల పోటీలు నిర్వహించారు. మండల స్థాయి ఆటల పోటీ లను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు , సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల హెచ్‌ఎం రవీందర్ నాయక్, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సంతోష్, బొల్లంపల్లి మాజీ ఉపసర్పంచ్ రాజునాయక్, ఉపాధ్యాయ సంఘం నాయ కులు రాజేందర్ రెడ్డి, గిరిజన విద్యార్థి సంఘం రాహుల్ నాయక్, సీనియర్ ప్లేయర్ శంకర్ నాయక్, బీరయ్య,స్పోర్ట్స్ ఇంచార్జ్ మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా శేఖర్ ఎన్నిక

నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్



యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కొల్లాపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా కొల్లాపూర్ మండలం, ఎల్లూరు గ్రామానికి చెందిన శేఖర్ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లా డుతూ ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ యువ నాయకులు జూపల్లి అరుణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి కొల్లాపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా విజయాన్ని అందించిన కొల్లాపూర్ తాలూకా యువ ఓటర్ మహాశయులకు, కాంగ్రెస్ సీనియర్ నాయ కులకు యూత్ కాంగ్రెస్ నాయకులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

స్ప్రింక్లర్ పైపులు పంపిణీ

నవతెలంగాణ-కోడేరు



మండల కేంద్రంలో రైతులకు స్ప్రింక్లర్ పైపులను గురువారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు . కోడేరు 10 , తురకదిన్నె 3, సింగయపల్లి 3, మాచుపల్లి 3, మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు సహకారంతో రైతులకు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ కరీం, పోడేండ్ల సురేష్ యాదవ్, చామంతి రాజు, మాది వార్డు సభ్యుడు ఆదిరాజు, తిరుపతయ్య, వీరస్వామి,ఆది ప్రశాంత్, అనుముల పురేందర్,ఆది బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.